11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 114 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | మంగళవారం 30 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :114 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | TUE 30 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం...

- ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం
- మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు నిర్ణయం
- అన్నమయ్య జిల్లా పేరు యథాతథం, జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్పు
- మొత్తం 24 కీలక అంశాలపై చర్చించి ఆమోదించిన మంత్రివర్గం
- జనవరి 1 నుంచి కొత్త మార్పులు అమల్లోకి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్ర బాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది.గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు.మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఒకేసారి 52 ఉపగ్రహాలను ప్రయోగించిన రష్యా

- నింగిలోకి దూసుకెళ్లిన సోయుజ్-2.1ఎ రాకెట్
- యూఏఈ కోసం ప్రత్యేక విద్యా ఉపగ్రహం ప్రయోగం
- భూమిని పర్యవేక్షించేందుకు రెండు కీలక శాటిలైట్లు
- నౌకల కదలికలను గుర్తించేందుకు వ్యవస్థ విస్తరణ



పెన్ పవర్ డెస్క్:రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థ మరో భారీ ప్రయో గాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. సోమవారం వోస్టోక్నీ కాస్మోడ్రోమ్ నుంచి సోయుజ్-2.1ఎ వాహకనౌక ద్వారా ఒకేసారి 52 ఉపగ్రహాలను విజయవంతంగా

వివరాలు 2లో..

## ఏపీలో నేరాలు బాగా తగ్గాయి

### డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

- పోలీసు శాఖ ఎంతో పురోగతి సాధించిందన్న డీజీపీ
- పోలీసింగ్ వ్యవస్థను ఆధునికంగా మారుస్తున్నామని వెల్లడి
- మావోల కార్యకలాపాలను కూడా కట్టడి చేస్తున్నామన్న డీజీపీ



పెన్ పవర్ డెస్క్:గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. 2025 సంవత్సరానికి సంబంధించి పోలీసుల పనితీరుపై రూపొందించిన ప్రత్యేక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీజీపీ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ మంచి పురోగతి సాధించిందని తెలిపారు.ప్రత్యేకంగా మహిళల భద్రత విషయంలో పోలీసుల చర్యలు ఫలితాలు ఇచ్చాయని డీజీపీ చెప్పారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో, వేధింపుల కేసులను వేగంగా పరిష్కరించడంలో పోలీసులు మరింత

వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో కొత్త టెర్రరిస్ట్ లీడర్..

### హఫీజ్, మసూద్ పనికిరారని భావిస్తున్న పాక్ ప్రభుత్వం

- ముఖాలు మార్చుకుంటున్న పాకిస్థాన్ టెర్రరిజం
- తెరపైకి కొత్త ఉగ్ర నేత యాకూబ్ షేక్
- యాకూబ్ ను 2012లోనే ఉగ్రవాదిగా గుర్తించిన అమెరికా



పెన్ పవర్ డెస్క్:భారత్‌పై ఉగ్రదాడుల పన్నాగాలకు వేదికగా మారిన పాకిస్థాన్... పేర్లు మారుస్తూ, ముఖాలు మార్చుకుం టూ ఉగ్రవాదాన్ని కొనసాగిస్తూనే ఉంది.'ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిస్థితులు కొంత మారినట్టు కనిపించినా, వాస్తవం మాత్రం మరోలా ఉంది. ఒకప్పుడు భారత్‌కు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులుగా ఉన్న హఫీజ్ సయీద్, మసూద్ అజార్ వంటి వాళ్లు ఒక్కసారిగా

వివరాలు 2లో..

## పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...

# 15 మంది సైనికుల మృతి


- బలూచిస్థాన్‌లో భీకర దాడులు
- పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలే లక్ష్యం
- దాడులకు బాధ్యత వహించిన బీఎల్ఏ, బీఎల్ఎఫ్, బీఆర్జీ సంస్థలు
- సీపెక్ మార్గంలో సైనిక వాహనంపై రిమోట్ కంట్రోల్ బాంబు దాడి
- బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసమే దాడులని ప్రకటించిన బలోచ్ గ్రూపులు



వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

- అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా
- బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం
- అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబా టుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల

వివరాలు 2లో..

## ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు

- ప్రకృతి వైద్య సలహాదారుగా సత్యనారాయణ రాజు నియామకం
- ప్రభుత్వ సలహాదారుడిగా పోచంపల్లి శ్రీధర్ రావు
- రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగనున్న మంతెన, శ్రీధర్ రావు



పెన్ పవర్ డెస్క్:ప్రకృతి వైద్య రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు.మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు

వివరాలు 2లో..

## వరల్డ్ ర్యాపిడ్ చెస్‌లో మెరిసిన తెలుగు తేజాలు..

### హంపి, అర్జున్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు

- వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు
- కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు సీఎం చంద్రబాబు అభినందనలు
- విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయుడిగా అర్జున్
- హంపికి పలువురు ఏపీ మంత్రులు, అర్జున్‌కు బండి సంజయ్ ప్రశంసలు

వివరాలు 2లో..



## ఐబొమ్మ రవి కేసులో వెలుగులోకి వచ్చిన మరో కోణం!

- ఐబొమ్మ రవి కేసులో దర్యాప్తు మరింత ముమ్మరం
- ప్రహ్లాద్ అనే వ్యక్తి డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసిన రవి
- బెంగళూరులో ఉన్న ప్రహ్లాద్‌ను పిలిపించి విచారించిన పోలీసులు




పెన్ పవర్ డెస్క్:సినీ పరిశ్ర మను కుదిపేసిన ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ కేసులో దర్యాప్తు రోజురో జుకూ మరింత లోతుగా వెళ్తోంది. ఐబొమ్మ నిర్వాహ కుడు

వివరాలు 2లో..

## అమెరికా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ యువతుల మృతి

- కాలిఫోర్నియా రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం
- కడియాల భావన, పుల్లఖండు మేఘన దుర్మరణం
- మృతుల స్వస్థలం మహబూబ్ నగర్ జిల్లా గార్ల మండలం


పెన్ పవర్ డెస్క్: అమెరి కాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. కాలిఫో ర్నియా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగా ణకు చెందిన ఇద్దరు యువ తులు దుర్మరణం చెందారు.

వివరాలు 2లో..



## రిటైర్మెంట్ హోమ్ లో మంటలు.. ఇండోనేసియాలో 16 మంది వృద్ధుల మృతి

- మరో 15 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది
- బాధితులకు మనాడోలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స
- నార్త్ సులవేసి ప్రావిన్స్ లో విషాదం



పెన్ పవర్ డెస్క్:ఇండోనేషియాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. నార్త్ సులవేసి ప్రావిన్స్ లోని ఓ రిటైర్మెంట్ హోమ్ లో అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడడంతో 16 మంది వృద్ధులు సజీవదహనమ య్యారు. సోమవారం నార్త్ సులవేసి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మనాడోలోని ఓ రిటైర్మెంట్ హోమ్ లో ఆదివారం రాత్రి మంటలు ఎగిసిపడ్డాయి.

వివరాలు 2లో..




## ఒంటరి మహిళలకు సాధికారత ఎప్పుడు

భారతీయ సమాజంలో భర్తను కోల్పోయిన మహిళలు, వివాహం కాని మహిళలు, విడాకులు పొందిన లేదా విడిపోయిన మహిళలు, వదిలివేయబడిన మహిళలను చారిత్రకంగా అశుభంగా భావించే దురాచారం బలంగా వేళ్లూనుకుంది. పితృస్వామ్య వ్యవస్థలో మహిళ సామాజిక గుర్తింపు ప్రధానంగా ఆమె వివాహ స్థితితోనే ముడిపడి ఉండటమే ఈ భావనకు మూలం. దీని ఫలితంగా ఒంటరి మహిళలు సామాజిక, ధార్మిక కార్యక్రమాల నుంచి బహిష్కరణకు గురవుతూ, వారి వేషధారణ, ప్రవర్తన, జీవనశైలిపై అనవసర ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. సతీసహగమనం వంటి అమానవీయ ఆచారాలు నిషేధించబడినప్పటికీ, వివక్ష మాత్రం రోజువారీ జీవితంలో సూక్ష్మంగా కానీ బలంగా కొనసాగుతోంది. తెలంగాణ ప్రభుత్వం 2014లో నిర్వహించిన కుటుంబ సర్వే ప్రకారం, రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది ఒంటరి మహిళలు ఉన్నారు. కొత్త పథకాల నిర్వచనాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 30 ఏళ్లు, పట్టణాల్లో 35 ఏళ్లు దాటిన వివాహం కాని మహిళలను కూడా కలిపితే ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. అయినప్పటికీ, ఇది ప్రజా విధానాలు, అభివృద్ధి చర్చల్లో తరచూ నిర్లక్ష్యం చేయబడుతున్న పెద్ద సామాజిక వర్గం. ఒంటరి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల మూలాలు పితృస్వామ్య సామాజిక నిర్మాణంలోనే ఉన్నాయి. మహిళ విలువను ఆమె భర్తతో ఉన్న సంబంధం ఆధారంగా కొలిచే పరిస్థితుల్లో, ఆ సంబంధానికి బయట ఉన్న మహిళలను సమాజం సాధారణానికి భిన్నంగా చూస్తుంది. దీని వల్ల వనరులపై హక్కులు తగ్గుతాయి, ఆస్తి, న్యాయ హక్కులు బలహీనపడతాయి. ఆర్థిక అసురక్షితత, సామాజిక ఒంటరితనం, మానసిక ఒత్తిడి ఒకదానికొకటి బలపరుస్తూ వీరి జీవితాలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్ర చరిత్రలో, ఒంటరి మహిళలు ఇప్పటికీ వినిపించని స్వరాలుగానే ఉన్నారు. చాలామంది భద్రతలేని, తక్కువ జీతాల అసంఘటిత ఉపాధులకే పరిమితమవుతుండగా, కుటుంబ సంరక్షణ బాధ్యతలు మొత్తం వారి మీదే పడుతున్నాయి. స్థిర ఆదాయం లేకపోవడం వల్ల పేదరికం నుంచి బయటపడడం కష్టమవుతోంది.

అవసరమైన పత్రాలు, సరైన అవగాహన లేకపోవడం, సామాజిక వివక్ష, వారి తరఫున మాట్లాడే వ్యక్తి లేకపోవడం వంటి కారణాలతో పెన్షన్‌లు, ఆరోగ్య సేవలు, నివాస సదుపాయాలు వంటి ప్రభుత్వ ప్రాథమిక సంక్షేమ సేవలకే పొందడమనేది కూడా పెద్ద సవాలుగా మారుతోంది. ఒంటరి మహిళల గౌరవాన్ని కాపాడాలంటే కేవలం ఆర్థిక సహాయం సరిపోదు. సమాజపు దృక్పథంలో మార్పు రావలిసిన అవసరం ఉంది. ఈ వాస్తవాలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన చర్యలు చేపట్టింది. 2025లో ఆసరా పథకం క్రింద ఒంటరి మహిళల పెన్షన్‌ను నెలకు రూ. 4,000కి పెంచింది. ఇది వారికి కీలక ఆదాయ సహాయంగా నిలుస్తోంది. అంతేకాకుండా, స్వావలంబనను ప్రోత్సహించే దిశగా ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా అర్హులైన మైనారిటీ మహిళలకు ఒకసారి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇది చిన్న వ్యాపారాలు, సూక్ష్మ ఉపాధులకు దోహదపడే చర్యగా మారింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు బలోపేతం అవుతూ, ఒంటరి మహిళలకు రుణాలు, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక అవగాహన, మార్కెట్ అనుసంధానాన్ని అందిస్తున్నాయి. ఆరోగ్య పథకాలు, పోషకాహార కార్యక్రమాలు, షీ– టీమ్ వంటి భద్రతా చర్యలు వారి గౌరవం, భద్రతపట్ల ప్రభుత్వ నిబద్ధతను చూపిస్తున్నాయి. అయితే పెన్షన్‌లు తాత్కాలిక ఉపశమనానికే పరిమితమవుతుండగా, అవగాహన లోపం, సామాజిక వివక్ష వల్ల చాలామంది లబ్ధి పొందలేకపోతున్నారు. చిన్న వ్యాపారాల స్థిరత్వానికి నిరంతర మార్గదర్శకత్వం, మార్కెట్ మద్దతు అవసరంబీ అలాగే ఒంటరి మహిళల మానసిక ఆరోగ్యానికి ఇంకా తగిన ప్రాధాన్యం లభించడం లేదు. ఒంటరి మహిళల సాధికారత అనేది కేవలం సంక్షేమ అంశం కాదుబీ అది అభివృద్ధికి కీలక అంశం. ఆర్థికంగా స్వతంత్రమైన మహిళ తన కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్తుంది, పిల్లల భవిష్యత్తులో పెట్టుబడి పెడుతుంది, సమాజాన్ని బలోపేతం చేస్తుంది. ఆమె సాధికారత రాష్ట్ర ఆర్థిక, సామాజిక నిర్మాణంపై బహుళ ప్రభావాన్ని చూపుతుంది. సమగ్ర అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్న తెలంగాణ రాష్ట్రం, ఒంటరి మహిళల కోసం ప్రత్యేకమైన, సమగ్ర విధాన రూపకల్పన చేయాల్సిన అవసరం ఉంది. సామాజిక భద్రత, ఆర్థిక సాధికారత, న్యాయ పరిరక్షణ, కౌన్సెలింగ్ సేవలు, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, వివక్షను ఎదుర్కొనే చర్యలు అన్నీ ఒకే చట్రంలో ఉండాలి. చవకైన నివాసాలు, సురక్షిత ప్రజా స్థలాలు, అందుబాటులో ఉన్న న్యాయ సహాయం, లక్ష్యబద్ధమైన ఉపాధి కార్యక్రమాలు ఈ విధానానికి పునాది కావాలి. ఒంటరి మహిళల సాధికారత ఒక భిక్షకాదు అది వారి హక్కు, న్యాయం, సమానత్వానికి సంబంధించిన అంశం.తెలంగాణ అభివృద్ధి నిజంగా అర్థవంతంగా మారాలంటే, ఒంటరిగా నిలబడాల్సిన పరిస్థితుల్లో ఉన్న ఒక్క మహిళ కూడా వెనుకబడకూడదు.

## అమెరికా రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలంగాణ యువతుల మృతి

- మొదటి పేజి తరువాయి

మృతులను మహబూబ్ నగర్ జిల్లా గార్ల మండలానికి చెందిన కడియాల భావన (24), పుల్లఖండు మేఘన (24)గా గుర్తించారు. ఉన్నత విద్య, ఉద్యోగాల నిమిత్తం వారు అమెరికాకు వెళ్లారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అక్కడి స్థానిక అధికారులు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో వారి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగపోయారు. వారి రోదన స్థానికులను కలచివేస్తోంది.

# వరల్డ్ ర్యాపిడ్ చెస్‌లో మెరిసిన తెలుగు తేజాలు..

ఫిడే వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు సాధించిన తెలుగు క్రీడాకారులు కోనేరు హంపి, అర్జున్ ఎరిగైసిలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. సోమవారం నాడు ఎక్స్ వేదికగా ఆయన ఇద్దరు క్రీడాకారులను ప్రత్యేకంగా ప్రశంసించారు.కోనేరు హంపిని ఉద్దేశించి చంద్రబాబు స్పందిస్తూ, “ఒక్క ఫలితంతో ఛాంపియన్లను అంచనా వేయలేం. అత్యున్నత స్థాయిలో పదేపదే పోటీపడే ధైర్యమే వారిని నిలబెడుతుంది. ప్రపంచ వేదికపై కాంస్యం సాధించడం మీ నైపుణ్యానికి నిదర్శనం. మీ ప్రయాణం, నిలకడ దేశంలోని లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది“ అని పేర్కొన్నారు.అదేవిధంగా అర్జున్ ఎరిగైసిని కూడా ఆయన కొనియాడారు. “పురుషుల్లో గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ ఘనత సాధించిన ఏకైక భారత క్రీడాకారుడిగా అర్జున్ నిలిచారు. తెలంగాణ బిడ్డ అయిన అర్జున్, భారత చెస్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేర్చారు“ అని చంద్రబాబు అన్నారు.

మరోవైపు, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, హోం మంత్రి వి. అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ ఎ. రవి నాయుడు కూడా హంపికి శుభాకాంక్షలు తెలిపారు. హంపి ఇప్పటికే ఈ ఛాంపియన్‌షిప్‌లో

ఐదు పతకాలు సాధించిందని, ఆమె మహిళా క్రీడాకారులందరికీ స్ఫూర్తిదాయకమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా అర్జున్‌ను అభినందించారు. తెలంగాణ గడ్డకు గర్వకారణంగా నిలిచిన అర్జున్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హంపిని కూడా అభినందించిన బండి సంజయ్, ఆమె దేశం గర్వపడేలా చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు.

### పాక్ ఆర్మీపై బలూచిస్థాన్ సాయుధుల మెరుపుదాడులు...

# 15 మంది సైనికుల మృతి

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని వారాలుగా బలోచ్ వేర్పాటువాద సాయుధ గ్రూపులు జరిపిన వరుస దాడుల్లో కనీసం 15 మంది పాకిస్థానీ సైనికులు మరణించారు. ప్రావిన్స్‌లోని కెచ్, పంజ్‌గూర్, తుర్బాత్, సురబ్, నసీరాబాద్ వంటి పలు ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయి. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ), బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్), బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) అనే మూడు సంస్థలు ఈ దాడులకు బాధ్యత వహిస్తున్నట్లు సోమవారం స్థానిక మీడియా వెల్లడించింది. డిసెంబర్ 23న కెచ్ జిల్లాలోని తేజాబన్ ప్రాంతంలో పాక్ ఆర్మీ పోస్టుపై తమ ఫైటర్లు దాడి చేసి ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ ప్రతినిధి జీయంద్ బలోచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆటోమేటిక్ ఆయుధాలు, గ్రెనేడ్ లాంచర్లతో ఈ దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 25న చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) మార్గంలో సైనిక వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రిమోట్ కంట్రోల్ బాంబును పేల్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారని వెల్లడించారు. అలాగే, తుర్బాత్‌లో పాక్ సైన్యం వినియోగిస్తున్న కమ్యూనికేషన్ టవర్‌ను ఆదివారం పేల్చివేసినట్లు ‘ది బలూచిస్థాన్ పోస్ట్’ పేర్కొంది.

మరోవైపు, డిసెంబర్ 27న సురబ్ జిల్లాలోని ఆర్‌సీడీ హైవేపై వాహనాలను అడ్డగించి, సైందక్ మైనింగ్ ప్రాజెక్టుకు చెందిన ట్రక్కులకు భద్రతగా

వస్తున్న కాన్వాయ్‌పై దాడి చేసినట్లు బలూచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) ప్రకటించింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మేజర్ గ్వాహ్రామ్ బలోచ్ తెలిపారు. నసీరాబాద్ జిల్లాలో శనివారం రాత్రి పాక్ సైనిక కాన్వాయ్‌తో తమ ఫైటర్లకు గంటపాటు ఎదురుకాల్పులు జరిగాయని, ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారని బలోచ్ రిపబ్లికన్ గార్డ్స్ (బీఆర్‌జీ) ప్రకటించింది. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం వచ్చేవరకు ఇలాంటి దాడులు కొనసాగిస్తామని ఆ సంస్థ స్పష్టం చేసింది.

# పాకిస్థాన్ లో కొత్త టెర్రరిస్ట్ లీడర్..

- మొదటి పేజి తరువాయి

వార్తల నుంచి మాయమయ్యారు. వారంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇదే సమయంలో పాకిస్థాన్ మరో కొత్త ఉగ్ర నేతను ముందుకు తెచ్చిందన్న ఆరోపణలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వస్తున్నాయి.ఆ కొత్త ఉగ్ర నేత పేరు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్. లష్కరే తోయిబా నుంచి ఉగ్ర శిక్షణ పొందిన ఇతడు, ఇప్పుడు స్వతంత్రంగా తనకంటూ ఓ కొత్త సంస్థను నిర్మించుకున్నాడు. ఆ సంస్థ పేరు సెంట్రల్ ముస్లిం లీగ్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ సంస్థను పాకిస్థాన్‌లో ఒక రాజకీయ పార్టీగా నమోదు చేశారు. అంతే కాదు, దీనికి పాక్ సైన్యం పరోక్షంగా మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

**యాకూబ్ షేక్ నేపథ్యం**

1972లో పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో జన్మించిన ఖారీ యాకూబ్, మొదట మదర్సాలో చదువు పూర్తిచేసి మతప్రచారకుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. అయితే క్రమంగా తీవ్రవాద భావజాలానికి లోనై ఉగ్రవాద మార్గంలోకి మళ్లాడు. 2012లోనే అమెరికా అతడిని అధికారికంగా ఉగ్రవాదిగా గుర్తించింది. అప్పట్లో అతడు లష్కరే తోయిబా కోసం పనిచేస్తున్నాడన్న ఆరోపణలు వచ్చాయి. అంతేకాదు, జైష్–ఎ–మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్‌తోనూ అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పలు ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి.

2017లో దిఫా–ఏ–పాకిస్థాన్ కౌన్సిల్ తరపున ఎన్నికల్లో పోటీ చేసిన యాకూబ్ ఓడిపోయాడు. అయినా రాజకీయాల్ని, ఉగ్రవాదాన్ని కలిపి నడిపే ప్రయత్నాన్ని మాత్రం ఆపలేదు. 2025 ప్రారంభంలో ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో, యాకూబ్ తాలిబాన్ పాలనకు వ్యతిరేకంగా ఫత్వా జారీ చేశాడు. ఇదే అంశం పాక్ సైన్యానికి అతడిని దగ్గర చేసింది. అప్పటి నుంచి యాకూబ్‌కు సైన్యం అండగా నిలుస్తోందన్న ప్రచారం మొదలైంది.

ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 14 మంది మరణించారు. హఫీజ్ సయీద్‌కు చెందిన రహస్య స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి. ఆ తర్వాత వీరిద్దరూ పూర్తిగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం వారు పాక్ సైన్యం నిఘాలోనే భద్రంగా ఉన్నారని సమాచారం. ఇదే సమయంలో పాకిస్థాన్ దేశంలో తెహ్రీక్–ఇ–తాలిబాన్, బలూచ్ లిబరేషన్ ఆర్మీ వంటి ఉగ్రసంస్థలు సైన్యానికి పెద్ద సవాలుగా మారాయి. వీటిని అణచివేయడంలో పాక్ సైన్యం విఫలమవుతోంది.

ఈ పరిస్థితుల్లోనే పాకిస్థాన్ మరోసారి పాత పద్ధతికే వెళ్లిందని విశ్లేషకులు చెబుతున్నారు. పాత ఉగ్రనేతలు అయిన హఫీజ్, మసూద్ ఇక పనికిరారని భావించి, వారి స్థానంలో కొత్త ముఖాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నమే ఖారీ యాకూబ్ షేక్ అని అంటున్నారు. ఉగ్రవాదాన్ని రాజకీయాల ముసుగులో దాచిపెట్టి, ప్రపంచాన్ని మభ్యపెట్టే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోందన్న విమర్శలు మరింత బలపడుతున్నాయి.

# ఐబొమ్మ రవి కేసులో వెలుగులోకి వచ్చిన మరో కోణం!

- మొదటి పేజి తరువాయి

రవిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ఈ విచారణలో వెలుగుచూస్తున్న విషయాలు దర్యాప్తు అధికారులను కూడా షాక్‌కు గురిచేస్తున్నాయి. తాజాగా ఈ కేసులో మరో విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది. రవి కేవలం పైరసీ వరకే పరిమితం కాకుండా, ఇతరుల గుర్తింపు పత్రాలను దొంగిలించి భారీ అక్రమాలకు పాల్పడ్డాడన్న అనుమానాలు బలపడుతున్నాయి.గతంలో పోలీసుల ముందు రవి ఇచ్చిన వాంగ్మూలంలో... ‘ప్రహ్లాద్ వెల్లేల’ అనే వ్యక్తి తన రూమ్‌మేట్ అని, ఐబొమ్మ నిర్వహణలో అతడికి కూడా పాత్ర ఉందని చెప్పాడు. అయితే విచారణ ముందుకు సాగిన కొద్దీ, రవి చెప్పిన మాటలన్నీ అబద్ధాలేనని తేలింది. వాస్తవానికి ప్రహ్లాద్‌కు ఏమాత్రం తెలియకుండానే అతడి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి కీలక డాక్యుమెంట్లను రవి దొంగలించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ దొంగిలించిన పత్రాలతో ప్రహ్లాద్ పేరుపై నకిలీ పత్రాలు సృష్టించి, బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించడం, వెబ్‌సైట్ కార్యకలాపాలకు ఉపయోగించుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో నిజాలను వెలికితీసేందుకు బెంగళూరులో నివసిస్తున్న ప్రహ్లాద్‌ను ప్రత్యేకంగా పిలిపించారు.రవి ఎదుటే ప్రహ్లాద్‌ను కూర్చోబెట్టి పోలీసులు విచారణ చేపట్టగా, అతడు ఇచ్చిన స్టేట్‌మెంట్ అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. తనకు రవి ఎవరో తెలియదని, తామిద్దరం ఎప్పుడూ రూమ్‌మేట్స్‌గా ఉండలేదని ప్రహ్లాద్ స్పష్టంగా చెప్పాడు. తన పేరుతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వాడుతున్నారన్న విషయం తెలిసి తీవ్రంగా కలత చెందానని పోలీసులకు వివరించాడు. తన డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు కూడా చేశాడు.

ఈ పరిణామాలతో ఇమంది రవి చేసిన నేరాల జాబితా మరింత పెద్దదిగా మారుతోంది. పైరసీతో పాటు ఐడెంటిటీ థెఫ్ట్, ఫోర్జరీ, మోసాలు వంటి తీవ్రమైన ఆరోపణలు అతడిపై నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే తరహాలో ఇంకెంతమంది అమాయకుల డాక్యుమెంట్లు దుర్వినియోగం అయ్యాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో రాబోయే రోజుల్లో మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# ఒకేసారి 52 ఉపగ్రహాలను ప్రయోగించిన రష్యా

- మొదటి పేజి తరువాయి

కక్ష్యలో ప్రవేశపెట్టింది. వీటిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) కోసం రూపొందించిన ఒక విద్యా ఉపగ్రహం కూడా ఉండటం గమనార్హం.ఈ ప్రయోగంలో భాగంగా యూఏఈకి చెందిన QMR`KWT`2 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. రష్యా, యూఏఈ, కువైట్ మధ్య సహకారాన్ని పెంచడంతో పాటు అరబ్ దేశాల్లో అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడం, అమెచ్యూర్ రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సేవలు అందించడం ఈ ఉపగ్రహం ముఖ్య ఉద్దేశమని స్పుత్నిక్స్ గ్రూప్ ప్రతినిధులు తెలిపారు.వీటితో పాటు సముద్రంలో నౌకల కదలికలను గుర్తించేందుకు రష్యా తన శాటిలైట్ ఆధారిత ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ వ్యవస్థను మరింత విస్తరించింది. ఇందులో భాగంగా పదుల సంఖ్యలో క్యూబ్‌శాట్ 3ఖ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీని పరీక్షించేందుకు సిట్రో–టీడీ ఉపగ్రహాలను కూడా ప్రయోగించినట్లు కంపెనీ పేర్కొంది.ఈ ప్రయోగంలో ఏఐఎస్‌టీ–2టీ సిరీస్‌కు చెందిన రెండు ఉపగ్రహాలు ప్రధానమైనవి. ఇవి భూమి ఉపరితలాన్ని ఫోటోలు తీసి,

డిజిటల్ మ్యాప్‌లను రూపొందించడంలో సహాయపడతాయి. అగ్నిప్రమాదాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను పర్యవేక్షించేందుకు కూడా ఉపయోగపడతాయి. కనీసం ఐదేళ్ల పాటు పనిచేసేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు

- మొదటి పేజి తరువాయి

దగ్గర చేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమన మార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన ‘ప్రకృతి చికిత్సాలయం’ ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్ కు కూడా కీలక పదవి**

ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్ రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్రసారం, ప్రజలతో ప్రభుత్వ కార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్ రావు అంటే ఎవరో కాదు... ప్రముఖ కార్టూనిస్ట్ గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు. ఈనాడు దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు.మంతెన సత్యనారాయణ రాజు, పోచంపల్లి శ్రీధర్ రావు ఇద్దరూ రెండేళ్ల పాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహదపడతాయని భావిస్తున్నారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

- మొదటి పేజి తరువాయి

సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# రిటైర్మెంట్ హోమ్ లో మంటలు.. ఇండోనేసియాలో 16 మంది వృద్ధుల మృతి

- మొదటి పేజి తరువాయి

చుట్టుపక్కల వారు సమాచారం అందించడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

మంటల ధాటికి అప్పటికే 16 మంది వృద్ధులు మృతి చెందారు. అగ్నిమాపక సిబ్బంది హోమ్ లోని 15 మందిని కాపాడి ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించేందుకు చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు. ప్రాథమిక పరిశీలనలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు తేలిందని, పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.

# ఏపీలో నేరాలు బాగా తగ్గాయి

- మొదటి పేజి తరువాయి

అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అలాగే మత్తు పదార్థాల రవాణాపై దృష్టి సారించి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడి చేయడంలో కూడా గణనీయమైన విజయాలు సాధించామని చెప్పారు. దొంగిలించిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో సాంకేతికతను ఉపయోగించి వేల సంఖ్యలో ఫోన్లను బాధితులకు తిరిగి అందించామని వివరించారు.రాబోయే రోజుల్లో పోలీసింగ్ వ్యవస్థను మరింత ఆధునికంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉండాలి? ఎలాంటి మార్పులు అవసరం? సాంకేతికతను ఎలా వినియోగించాలి? అనే అంశాలపై రెండు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాప్ జరగనుందని, ఇందులో పోలీసు విధుల్లో మార్పులు, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై లోతైన చర్చలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు నిజంగా కొత్త పోలీసింగ్ విధానాన్ని ప్రత్యక్షంగా చూడగలిగేలా ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు.

చట్టం ముందు అందరూ సమానమేనని డీజీపీ మరోసారి స్పష్టం చేశారు. ఎవరు చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా, ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగిస్తూ మావోయిస్టు కార్యకలాపాలను కూడా కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేయడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.సైబర్ నేరాలపై కూడా డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాల వెనుక చైనా కేంద్రంగా పనిచేస్తున్న పెద్ద ముఠాలు ఉన్నాయని చెప్పారు. మోసం జరిగిన వెంటనే బాధితుల డబ్బు విదేశాలకు తరలిపోతుండటంతో ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టడం చాలా కష్టంగా మారుతోందని తెలిపారు. అందుకే ప్రజలు ఎలాంటి ఆన్‌లైన్ లావాదేవీల్లోనైనా అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

మొత్తంగా మహిళల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, సైబర్ నేరాల అడ్డుకట్ట, నేరాల నియంత్రణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటే రాష్ట్రాన్ని మరింత సురక్షితంగా మార్చగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# 3.30 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**గాజువాక: పెన్ పవర్ , డిసెంబర్ 29:**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈమేరకు జీవీఎంసీ 71 వ వార్డు,సుందరయ్య కాలనీ,దత్తసాయి నగర్ లలో సుమారు రూ.3.30 కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాజువాక నియోజకవర్గ పరిధిలో 223 కోట్ల రూపాయల పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.భవిష్యత్ తరాలు చెప్పుకునేలా అన్ని వార్డుల్లోనూ పనులు చేపడుతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు,నాయకులు వెన్నెల ఈశ్వరరావు,పప్పు రాజారావు,కరణం కనకారావు, పప్పు శంకర్రావు,రొంగలి లక్ష్మీనాయుడు,వార్డు అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు,కార్యదర్శి చందర్రావు,నక్కా రాజారావు,క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసరావు,రమణ,శంకరమ్మ, కుంచుమాంబ కాలనీ అధ్యక్షుడు మోహన్,దత్తసాయి నగర్ అధ్యక్షుడు ధనరాజు,నారాయణ, రామరాజు,శేషు,ఆచారి,కుంచ నాయుడు,బ్యాంకు ప్రసాద్,రాము,ఈశ్వరరావు,జోనల్ కమిషనర్ శేషాద్రి,డీఈ అప్పారావు,ఏఈ,వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

## నూతన సంవత్సర వేడుకల్లో అప్రమత్తంగా ఉండాలి



* మద్యం తాగి వాహనం నడిపితే సీజ్ తప్పదు
* గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్

గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ **29:**డిసెంబర్ 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సంబరాల పేరిట మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించినా లేదా జూదం ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ సంయమనం పాటించాలని సూచించారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవ్వరూ నిబంధనలు ఉల్లంఘించకుండా సహకరించాలని ఆయన కోరారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రలను సందర్శించిన. డిపిఎం.

**ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు(డిపిఎం) ఎం శ్రావణ్ కుమార్ నాయుడు.**



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 29 పెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురం మండలం లోవముతా ప్రాంతంలో పలు గ్రామాలలో ప్రకృతి వ్యసాయ క్షత్రాలను ఒడిశా రాష్ట్రం ప్రధాన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన 16 మంది రైతులు సోమవారం సందర్శించారు.మండలంలోని బాతుగుడబ, పెంగవ,చాపరాయి బిన్నిడి, గ్రామాలలో రైతులు అమలు చేయుచున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వారు సందర్శించారు.ఈ మేరకు ఎం శ్రావణ్ కుమార్ నాయుడు,మాట్లాడుతూ జీడిమామిడి,మామిడి తోటల్లో రైతులు అమలు చేస్తున్న అంతర పంటలు పసుపు,అల్లం,పైనాపిల్,కర్రపెండ్లం,తీగజాతులు మొదలగు పంటలు గురించి,ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులు చేస్తున్న విధానం,మరియు ఆదాయ వ్యయాలు గురించి వివరించారు.పండ్ల తోటలలో అంతర పంటలు వేసుకుంటే అదనపు ఆదాయం లభిస్తుందని,అంతేకాక మొక్కలలో జీవవైవిద్యం పెంపొందించడం జరుగుతుందని,దీనివలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు.365 రోజులు ఏదోఒక పంటతో భూమిని కప్పి ఉంచే విధంగా పంటలు వేసుకోవాలి ఆముదం,సజ్జలు, అలసందలు, కంది,గోరుచిక్కుడు,అసోసియట్ క్రాప్(ఇతర పంటలు)గా వేసుకోవాలనీ,బయో డైవర్ష్ పంటలు గా గోంగూర,ముల్లంగి,తోటకూర,బెండ తీగ జాతి మొక్కలు వేసుకోవాలని వివరించడం జరిగినది.అదేవిధంగా రబీ డ్రై సోయింగ్ వేయు విధానం మరియు వేరుశనగ,ప్రొద్దుతిరుగుడు,మొదలగు పంటల ద్వారా నేల సారవంతం పెరగడం,తేమ నిల్వ మెరుగు పడటం,అదనపు ఆదాయం పొందడం వంటి ప్రయోజనాలను ఉంటాయని తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి రైతు కూడా ఈ పద్ధతిని పార్టీ ఇస్తున్నారన్నారు.ప్రాంత రైతులు వ్యవసాయ రంగంతో పాటు అనుబంధ కార్యక్రమాలైన గొర్రెలు,మేకలు,కోళ్లు,పశు సంపద,చేపలు మొదలు పెంచుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు.ఈ పర్యటన ద్వారా పాల్గొన్న రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలు మరియు అంతర పంటలపై అవగాహన పెంచుకుని,తమ ప్రాంతాల్లో అమలు చేసుకోవాలని తెలియజేశారు.జిల్లా లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేయు విధానం అభినందించ దగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో జెట్టు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.ఎస్ ప్రహరాజ్,కో డైరెక్టర్ ఎం నూకం నాయుడు.రైతులు ఆమి బిడ్డిక కుమారి,గీత నిమ్మల ఎన్.ఎఫ్.ఎ లు తరుణ్ ఆదిత్య,శ్రీను,దేవి ప్రసాద్ పాల్గొన్నారు.

# నర్సీపట్నం మున్సిపల్ పద్దు ఆమోదం



**-వార్షిక బడ్జెట్ రూ.44.70 కోట్లు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 29) :**నర్సీపట్నం మున్సిపాలిటీ 2026 – 27 వార్షిక బడ్జెట్ ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రారంభ నిల్వ 10.36 కోట్లు, ఆదాయాన్ని 34.34 కోట్లుగా అంచనా వేశారు. మొత్తం 44.70 కోట్లు వార్షిక బడ్జెట్ కాగా, ఖర్చులు 42.30 కోట్లు పోగా 2.40 కోట్లు మిగులు బడ్జెట్ అంచనాగా చూపించారు. చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో వార్షిక బడ్జెట్ కు ఆమోదముద్ర పడింది. అనంతరం కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రారంభమైంది. ఎజెండాలోని అంశాలను సభ్యులకు చదివి వినిపించారు. బడ్జెట్లోని కేటాయింపులపై మరియు మున్సిపాలిటీలోని నిధుల వినియోగం పైన అధికార ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య వాదోపవాదాలు జరిగాయి. బడ్జెట్ పై 26 వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సుదీర్ఘంగా ప్రసంగించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ పైనా, పట్టణంలో పారిశుధ్య పనుల పైనా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. 2026 – 27 బడ్జెట్ సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాస్తవికంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ జంపా సురేంద్ర, చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మిలను అభినందించారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మూడు బడ్జెట్లలో అంకెల గారడి ఉండేదని, ప్రజలను గందరగోళంలో పడవేసే పరిస్థితి ఉండేదని విమర్శించారు. మున్సిపాలిటీలో మొత్తం 9.11 కోట్లు వి ఎమ్ ఆర్ డి ఏ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు కల్వర్టులు వంటి 107 పనులు మంజూరైనట్లు తెలిపారు. ఉత్తరవాహిని సమీపంలోని శ్రీసత్యనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న కళ్యాణం మండపంను 75 లక్షలతో పూర్తి చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ కి ఎదురుగా ఉన్న రుత్తల లత్సాపాత్రుడు నందనవనంలోని స్కేటింగ్ రింక్ మరమ్మతులకు స్పీకర్ చొరవతో 25 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. యువతను వ్యసనాల నుండి దూరం చేసి, క్రీడల వైపు మళ్ళించేందుకు వీలుగా మున్సిపాలిటీలో 20 లక్షలతో మూడు క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే మూడు నెలల్లో మున్సిపాలిటీలోని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్టీలకతీతంగా 28 వార్డుల్లో కౌన్సిలర్లు నెలకు ఒకరోజు పర్యటించి, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలని కోరారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యతగా ప్లాస్టిక్ నిర్మూలనపై కృషి చేస్తే ఫలితాలు ఉంటాయని చింతకాయల పద్మావతి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల

**విద్యార్థులకు 'ముస్తాబు' కిట్ల పంపిణీ**

**వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది**

**జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 29:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముస్తాబు కార్య క్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న క్రమంలో, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులకు అవసరమైన ము స్తాబు కిట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరెం ధిర ప్రసాద్ పంపిణీ చేశారు.జిల్లాలోని 23 సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థు లకు ఉపయోగపడేలా ఈ కిట్లను అందజే యగా, పెందుర్తికి చెందిన బాదిరెడ్డి సూర్య ప్రకాష్ ఈ కార్యక్రమానికి సహకారం అందిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, ముస్తాబు కిట్లను సద్వినియోగం చేసు కుని వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిస రాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటిం చాలని విద్యార్థులకు సూచించారు. పరిశుభ్రత అలవాట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కా కుండా, హైజీన్, క్రమశిక్షణ, నాయకత్వ లక్ష ణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఇలాంటి మంచి అలవాట్లు విద్యా ర్థులను విద్యా రంగంలోనే కాకుండా జీవి తంలోని అన్ని రంగాల్లో విజయవంతులుగా తీర్చిదిద్దుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె. రామారావు, ఏఎస్డ బ్ల్యూఓ ఆర్. శ్యామల, వసతి గృహ సంక్షేమ అధికారులు అనురాధ, మహేంద్ర మణి, అన్నపూర్ణ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్‌లో రూ.49 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ పనులకు శ్రీకారం

**ప్రభుత్వ విప్, గణబాబు ఆదేశాలతో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 29 :** ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశానుసారం జీవీఎంసీ 91వ వార్డు, గోపాలపట్నం, లక్ష్మీనగర్ ఈ–బ్లాక్ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా కీలక అడుగు పడింది. సోమవారం రూ.49 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు మరియు డ్రైనేజీ పనుల ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నారిపిన్ని సత్తిరాజు, నరవ అనూష, 91వ వార్డు జనసేన అధ్యక్షులు నరేంద్ర, తులసి, ఏఈ శేఖర్, కొండబాబు పాల్గొన్నారు. అలాగే కనకలక్ష్మి, జనసేన నాయకుడు గరికిన వీరబాబు, శివ, కనకమహాలక్ష్మి, పార్వతీ, లోకేష్, నాయుడు తదితర నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లక్ష్మీనగర్ ఈ–బ్లాక్ ప్రాంతంలో రోడ్డు, డ్రైనేజీ సదుపాయాల కొరత వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తొలగిపోతాయని, రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్యే గణబాబు చొరవతో నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వెలంపేట మురికివాడను స్పెషల్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తాం

**నిర్వాసితులకు తక్షణమే ఇళ్ల నిర్మాణాలు మున్సిపల్ శాఖ మంత్రి డా. పి. నారాయణ**



**విశాఖ దక్షిణం పెన్ పవర్, డిసెంబర్ 29 :**రాష్ట్రంలోనే అత్యధికంగా మురికివాడ ప్రాంతా లు ఉన్న విశాఖ నగరంలో నిర్వాసితులకు తక్ష ణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని, ఇందు కు అనుగుణంగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌లు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్ట ర్ పి. నారాయణ తెలిపారు.విశాఖ పర్యటనలో భాగంగా సోమవారం దక్షిణ నియోజకవర్గంలోని వెలంపేట లక్ష్మీనగర్ మురికివాడ ప్రాంతాన్ని మంత్రి డా. పి. నారాయణ పరిశీలించారు. ఈ పర్యటనలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, స్థానిక కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికా రులతో కలిసి మంత్రి ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను మంత్రి స్వయంగా అడిగి తెలుసు కున్నారు. గత 50 ఏళ్లుగా ఇదే ప్రాంతంలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, వర్షాకా లంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని స్థానికులు మంత్రికి విన్నవించారు. 177 కుటుం బాలకు తక్షణమే ఇళ్లను నిర్మించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.మేయర్, ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్, జీవీఎంసీ కమిషనర్ కలిసి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి అక్కడి వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. కేవలం ఆరు చదరపు అడుగుల స్థలంలో కుటుంబాలు జీవనం సాగించడం బాధాకరమని పేర్కొంటూ, వారికి తగిన నివాసాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వెలంపేట ము రికివాడ ప్రాంతాన్ని స్పెషల్ ప్రాజెక్టుగా తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని, ఇక్కడి వాస్తవ పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన నిర్ణ యాలు తీసుకునేలా చేస్తామని మంత్రి తెలిపా రు. సాధ్యమైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, వె లంపేట మురికివాడ సమస్య ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. లక్ష్మీనగర్ లేఔట్‌తో పాటు మరో ఐదు ప్రాజె క్టులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి పరిష్కా రమైతే విశాఖ దక్షిణ నియోజకవర్గం రాష్ట్రం లోనే మోడల్ నియోజకవర్గంగా మారుతుంద న్నారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యా యని, గృహాల సమస్య మాత్రమే మిగిలి ఉం దని తెలిపారు. పూర్ణ మార్కెట్ సమస్య కూడా పరిష్కారమైతే నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారతాయని మంత్రికి వివరించారు.

నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడు తూ, దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, వాటిని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిష నర్లు డి.వి. రమణమూర్తి, పి.ఎం. సత్యవేణి, ప్రధాన ఇంజనీర్ పి.వి. సత్యనారాయణ రాజు, జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, రాయల్ బాబు, సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణం రాజు, ఏపీడి పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న పెన్షన్ల పంపిణీ కార్యక్రమం....

ఎంపీడీవో సత్య శ్రీనివాస్......



**నాతవరం, పెన్ పవర్ (డిసెంబర్ 29)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని నాతవరం ఎంపీడీవో ఎం. సత్య శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 10986 మంది పింఛన్ దారులు ఉన్నారన్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించామన్నారు. లబ్ధిదారులంతా ఇళ్ల వద్దే అందుబాటులో ఉండి పెన్షన్ పంపిణీకి సహకరించాలని ఆయన కోరారు.

## నూతన సంవత్సర వేడుకలు బాధ్యతాయుతంగా, సురక్షితంగా జరుపుకుందాం......

- న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు...
- ఎస్సై వై తారకేశ్వరరావు...



**నాతవరం, పెన్ పవర్ (డిసెంబర్ 29)** నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా, బాధ్యతాయుతంగా, సురక్షితంగా జరుపుకుందామని స్థానిక ఎస్సై వై. తారకేశ్వరరావు తెలియజేశారు. సోమవారం నాతవరంలో మీడియాకు ఇచ్చిన సమాచారం లో డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీస్ సూచనలు ప్రకారం డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడిపిన, డ్రంకెన్ డ్రైవ్ చెకింగ్ తప్పనిసరిగా చేయబడతాయని, హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరి అని నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అర్ధరాత్రి డిజె సౌండ్, శబ్ద కాలుష్యం నిషేధమని, మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు జీరో టాలెరెన్స్ , ఈవ్ టీజింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని, 18 ఏళ్ల లోపు వారికి వాహనాలు ఇవ్వడం మద్యం అందించడం నేరమని అన్నారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధన పాటించాలని, బైక్ రేస్లు, బాణసంచా కాల్చుటకు అనుమతులు లేవని, రోడ్లపై గుంపులు, అడ్డంకులు సృష్టించవద్దని, అత్యవసర పరిస్థితిలో 100,112 కు కాల్ చేయవచ్చునని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై, మీ మీ కుటుంబానికి కొత్త సంవత్సరంలో విషాదాన్ని నింపవద్దని పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ తెలియజేశారు.

## కిలో కాఫీ 600 రూపాయలు కొనుగోలు చెయ్యాలి.

- బెర్రీబొర్రర్ నష్టపరిహారం ఆదివాసీ కాఫీ రైతులకు చెల్లించాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం.




**అరకులోయ పెన్ పవర్ 29:** అంతర్జాతీయ మార్కెట్ లో అరకు కాఫీకి గిరాకి ఉందని గొప్పగా ప్రకటిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న ఆదివాసి కాఫీ రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ ఆదివాసీ రైతులు పండిస్తున్న ఆర్గానిక్ పార్చ్ మెంట్ కాఫీ 600 రూపాయలు చెర్రీ కాఫీ 300 రూపాయలు పండు కాఫీ 150 రూపాయలు కొనుగోలు చేయాలని బెర్రీ బొర్రర్ వ్యాధి సోకి నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది అరకువేలి ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మండల అధ్యక్ష కార్యదర్శులు చిన్నబాబు బుజ్జిబాబు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఆదివాసీ ప్రాంతంలో పండిస్తున్న అరకు ఆర్గానిక్ కాఫీ కు అంతర్జాతీయ మార్కెట్ లో మంచి గుర్తింపు ఉందని కాఫీ పంట పండిస్తున్న ఆదివాసీ రైతులకు మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడేరు ఐటీడీఏ ,కాఫీ బోర్డు నుండి గిట్టుబాటు ధర చెల్లించడం లేదని అరకు ఆర్గానిక్ కాఫీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ధర పలుకుతున్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పార్చ్ మెంట్ కాఫీ 450/- చెర్రీ కాఫీ 270/- పండు కాఫీ 70/- రూపాయలు మాత్రమే ప్రకటించారని ఆదివాసి కాఫీ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధర గిట్టుబాటు కావడం లేదని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేరు ఐటీడీఏ పార్చ్ మెంట్ కాఫీ 600/- చెర్రీ కాఫీ 300/- పండు కాఫీ 150/- రూపాయలు ప్రకటించి కొనుగోలు చేయాలని అరకువేలి మండలం చినలబుడు, చొంపి, పెదలబుడు, కొత్తబల్లుగుడ డుంబ్రిగుడ మండలంలో 2 వేల మంది ఆదివాసీ కాఫీ రైతులు సుమారు 3 వేల ఎకరాలు బెర్రీ బొర్రర్ వ్యాధి సోకి నష్టపోయిన ఆదివాసీ కాఫీ రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఎకరానికి 5 వేలు మాత్రమే నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించి నేటికీ చెల్లించలేదని నష్టపరిహారం ఎకరానికి 50 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పాడేరు ఐటిడిఎ ద్వారా అందిస్తున్న ప్రోత్సహకాలు ఆదివాసీ కాఫీ రైతులకు అందటం లేదని 2023 సంవత్సరంలో కొత్తగా కాఫీ నాటుకోన్న ఆదివాసీ రైతులు మొత్తం 10 వేల మంది 10వేల ఎకరాలు, 2024 సంవత్సరంలో అనుసంధానంగా ఆదివాసీ రైతులు 12 వేల ఎకరాలు 12 వేల మంది రైతులు, 2025 సంవత్సరంలో 8 వేల ఎకరాలు అనుసంధానంగా పనులు చేశారని వీటికి సంబందించిన ప్రోత్సహక నిధులు నేటికీ జమకాలేదని ఒక్కొక్క రైతుకు ఎకరాకు అనుసంధానం పనులు గాను ఎకరాకు 9000/-రూపాయలు మూడు సంవత్సరల ప్రోత్సహక నిధులు సుమారు 2 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. గతంలో 67 కోట్లు బాయిలు కోసం రైతులు ఐ టీ డి ఏ లో ఆందోళన చేస్తే రైతుల ఖాతాలో లో జమ చేస్తాము అని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు జమ చేయలేదని ప్రతిఏటా నిధులు విడుదల అవుతున్నప్పటికీ రైతుల ఖాతాలో జమ కావడం లేదని తక్షణమే ఆదివాసి కాఫీ రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆదివాసి కాఫీ రైతులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## విశాఖ పార్లమెంటరీ టిడిపి నియమితులు అయిన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ని మర్యాదపూర్వకంగా కలిసిన స్టీల్ టి ఎన్ టి యు సి నాయుకులు

**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 29:** జాతీయ తెలుగుదేశం పార్టీ నూతనంగా నియమించిన విశాఖ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు చోడే పట్టాభి ని మరియు ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ ని మర్యాదగపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలకు తగిన గుర్తంపు ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు చురుకుగా పని చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, ఉపాధ్యక్షుడు నాగుబిల్లి లక్ష్మణరావు, ఎస్ వి అప్పలరాజు ,యూనియన్ సీనియర్ నాయుకులు నంబారు పెద్ద దేముడు ,నంబారు చిన్న దేముడు, గాజువాక తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్ కుమార్ ,73 వార్డు నాయుకుడు బి సి సెల్ అధ్యక్షుడు దొడ్డి వెంకట అప్పారావు వార్డు సీనియర్ నాయుకులు గుంటుపల్లి ప్రసాద్ కొయ్య సింహాద్రి తదితరులు పాల్గొని శుభాకాంక్షులు తెలిపారు.



## అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని సందర్శించిన కూటమి నాయకులు



**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 29**
అగనంపూడి జీవీఎంసీ జోనల్ కార్యాలయంను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పర్యవేక్షించిన 85 వ వార్డు కూటమి నాయకులు, ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ కూటమి నాయకత్వంలో అగనంపూడి లో జోనల్ కార్యాలయం రావడం చాలా సంతోషకరమని చుట్టుపక్కల నివాసం ఉన్న ప్రజలందరికీ పరిపాలన సేవలు మరింత చేరువ కాబోతున్నాయని , త్వరలోనే జోనల్ కార్యాలయం ఓపెనింగ్ జరుగుతుందని అన్నారు. ఈ విశాఖ పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షుడు గవర సోమశేఖర్, బిజెపి వార్డు అధ్యక్షుడు కోసూరి తాతారావు, టిడిపి ప్రధాన కార్యదర్శి విందుల రాజు ,హాస్పిటల్ డైరెక్టర్ డొక్కా రమేష్ , శీరంశెట్టి బాబ్జి, కొర్రాయి జగదీష్, డాక్టర్ తాతాజీ,ఈగల పోలినాయుడు, గొల్లవిల్లి నూకరాజు, కడవల రమణ, గీతా అన్నపూర్ణ, రావాడ శిరీష, గోపిశెట్టి పద్మ, గొడ్డి గురుమూర్తి, ముచ్చురాజు, డి ఎస్ వి నరసింగరావు,పాముల వసంత్, మాదాసు రామకృష్ణ, ఉరికూటి రాజు, కరణం గణేష్, వడ్డాది శ్రీనివాసరావు,అమర పిన్ని త్రినాథ్, ఎలమంచిలి రమణ, ఎదూరి కుమార్, దొప్ప వాసు, సురేషు, బంధం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సర్పంచిను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాల్గొన.

### కొట్నాపల్లి సర్పంచ్ బొంజుబాబు ను పారమర్శించినా అరుకు మాజీ ఎమ్మెల్యే పాల్గుణ

**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 29** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం. కొట్నాపల్లి పంచాయతీ సర్పంచ్ దశ్రీ కాకరి బొంజుబాబు గత వారంలో బైక్ ఆక్సిడెంట్ అయిన విషయం తెలుసుకొని ఈరోజు సర్పంచ్ బొంజుబాబు గ్రామం ఐన చింతకొట్టు గ్రామంలో తన నివాసంలో వెళ్లి తన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ధైర్యం నింపిన అరుకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఈకార్యక్రమంలో హుకుంపేట మండల సీనియర్ నాయకులు గండేరి చిన్నసత్యం తడిగిరి ఎంపీటీసీ వైసీపీ సీనియర్ నాయకులు పరదాని భీమలింగేశ్వరావు హుకుంపేట మండలం పిసా చైర్మన్
కిల్లో రామకృష్ణ భారమోసి మాజీ సర్పంచ్ కిముడుబోయిన



రాజారావు హుకుంపేట మండలం వైసీపీ సీనియర్ నాయకులు చప్పాలి మహేష్ హుకుంపేట మండల సోషల్ మీడియా ప్రతినిధి కొండకించంగి కోటిబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇన్నోవేషియా 2025ను ప్రారంభించిన సృష్టి వరల్డ్ స్కూల్




**కూర్మన్నపాలెం :పెన్ పవర్ , డిసెంబర్ 29**
ఉక్కునగరం సెక్టర్ - 11 లో గల సృష్టి వరల్డ్ స్కూల్ అధికారికంగా ఇన్నోవేషియా 2025 - ఎఐ రెడీనెస్ అండ్ డిజిటల్ ఫ్యూచర్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది, ఇది ఎఐ-ఇంటిగ్రేటెడ్ మరియుఎఐ -రెడీ స్కూల్‌గా పరివర్తన చెందడంలో ఒక నిర్వచించే మైలురాయిని సూచిస్తుంది. జియో పిసి -ఎం బైబ్తో వ్యూహాత్మక సహకారంతో ప్రవేశపెట్టబడిన ఈ కార్యక్రమం ప్రస్తుతం జరుగుతోంది మరియు ఇప్పటికే 6 నుండి 10 తరగతుల వరకు పాఠశాల అంతటా 1,300+ మంది విద్యార్థులను నిమగ్నం చేసింది, ఈ సెషన్‌ను మరియు పాఠ్యాంశాల్లో భాగంగా కొనసాగుతున్న కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఇన్నోవేషియా 2025 అనేది సమగ్రమైన, పాఠ్యాంశాలతో కూడిన ఎఐ విద్యా చొరవ, ఇది నాలుగు-మాడ్యూల్ పూర్తి-సెషన్ ప్రోగ్రామ్‌గా రూపొందించబడింది, ఇది సాధారణ విద్యా గంటలలోపు అందించబడుతుంది. మాడ్యూల్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫండమెంటల్స్, ఎఐ చుట్టూ ఉన్న ప్రపంచం, డేటా అక్షరాస్యత, మెషిన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఎఐ లను క్రమంగా కవర్ చేస్తాయి, ఎపిసోడిక్ ఎక్స్‌పోజర్ కాకుండా నిర్మాణాత్మక, వయస్సుకు తగిన మరియు స్థిరమైన అభ్యాసాన్ని నిర్ధారిస్తాయి.

ప్రతి మాడ్యూల్ తరువాత తప్పనిసరి అంచనా వేయబడుతుంది, ఇది విద్యార్థుల అవగాహన మరియు నైపుణ్య సముపార్జన యొక్క నిరంతర మూల్యాంకనాన్ని అనుమతిస్తుంది. మాడ్యూల్స్ విజయవంతంగా పూర్తయిన తర్వాత, విద్యార్థులు స్పష్టంగా నిర్వచించబడిన సర్టిఫికేషన్ మార్గం ద్వారా పురోగమిస్తారు. అభ్యాసకులు ప్రాథమిక స్థాయిలో ఎఐ అన్వేషకులుగా గుర్తించబడతారు, ఏఐ పూర్తి ధృవీకరణ వైపు ముందుకు సాగుతారు మరియు చివరికి వారి ఏఐ అక్షరాస్యత మరియు సంసిద్ధతను ధృవీకరిస్తూ జియో పిసిఅధికారికంగా అందించే ఏ ఐ-రెడీ స్టూడెంట్ సర్టిఫికేట్‌ను అందుకుంటారు. లెర్న్-అప్లై-అసెస్ ఫ్రేమ్‌వర్క్ చుట్టూ విద్యాపరంగా రూపొందించబడిన ఇన్నోవేషియా 2025, వాస్తవ ప్రపంచ ఏఐ అప్లికేషన్‌లు మరియు నైతిక అవగాహనతో సంభావిత అభ్యాసాన్ని అనుసంధానిస్తుంది. విద్యార్థులు విమర్శనాత్మక ఆలోచన, గణన తార్కికం, సృజనాత్మకత మరియు అంతర్ విభాగ సమస్య పరిష్కారాన్ని పెంపొందించే ఆచరణాత్మక ఏఐ వినియోగ సందర్భాలకు గురవుతారు, అదే సమయంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో బాధ్యతాయుతమైన మరియు నైతిక నిశ్చితార్థాన్ని బలోపేతం చేస్తారు.

ఐటీ కాలాల్లో ప్రోగ్రామ్ యొక్క సజావుగా ఏకీకరణ స్కేలబిలిటీ, స్థిరత్వం మరియు కొలవగల అభ్యాస ఫలితాలను నిర్ధారిస్తుంది, ఇన్నోవేషియాను ఒకేసారి జోక్యం చేసుకునే అవకాశం లేకుండా స్థిరమైన ఏఐవిద్యా పర్యావరణ వ్యవస్థగా ఉంచుతుంది. పరిశ్రమ-సమలేఖన కంటెంట్, నిర్మాణాత్మక పురోగతి మరియు గుర్తింపు పొందిన ధృవీకరణ విద్యార్థుల డిజిటల్ మరియు ఆవిష్కరణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తాయి. ఇన్నోవేషియా 2025 ద్వారా, సృష్టి వరల్డ్ స్కూల్ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న విద్య పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. జియో పిసి-ఎం బైబ్ తో ఈ సహకారం ప్రతి శ్రీష్టియన్ ఏ ఐ-సిద్ధంగా ఉన్న అభ్యాసకుడిగా మారేలా, పెరుగుతున్న ఏఐ-ఆధారిత ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు మరియు నైతిక పునాదితో సాధికారత పొందేలా ఉద్దేశపూర్వకంగా రూపొందించబడిందని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది .

## గోలి కాయ సైజులో నాటుకోడి గుడ్డు.. ఆశ్చర్యపోయిన గ్రామస్తులు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయితీ దామనాపల్లి గ్రామంలోని గొన్నూరు వీధిలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. గొన్నూరు వీధిలో నివాసముంటున్న పల్లం నాయుడు పెంచుతున్న నాటు కోడి సోమవారం సాయంత్రం గోలి కాయ సైజులో గుడ్డును పెట్టడంతో రైతుతో పాటు గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. సాధారణంగా నాటుకోడి గుడ్లు సాధారణ పరిమాణంలో ఉండగా, గోలి కాయ పరిమాణంలో గుడ్డు రావడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని ఆ గుడ్డును ఆసక్తిగా తిలకించారు. ఇలాంటి అరుదైన ఘటనలు గ్రామాల్లో అప్పుడప్పుడు చోటుచేసుకుంటుండగా, ఈ సంఘటన ప్రస్తుతం దామనాపల్లి



గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అరకులోయ పెన్ పవర్ 29:** అరకు సర్కిల్ పరిధిగల ప్రజలందరూకు ముందుగా 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. హిమగిరి
సర్కిల్ పరిధిలో గల అరకు వేలి. డుంబ్రిగూడ. అనంతగిరి మండల ప్రజలకు. లాడ్జి. రిసార్ట్స్ .హోటల్స్ మరియు అరకు కు వచ్చే పర్యాటకులకు పోలీస్ వారు విజ్ఞప్తి
ఈ డిసెంబర్ 31 నా న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకుంటున్నా ప్రజలు మరియు పర్యాటకులు సర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అసంఘిక కార్యక్రమాలు మరియు అశ్లీల కార్యక్రమాలు జరగకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా అలాగే ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఉండాలని లాడ్జిస్. రిసార్ట్స్. మరియు గెస్ట్ హౌస్ లో అలాగే బహిరంగ ప్రదేశాలలో ఎటువంటి పోలీస్ వారి పర్మిషన్ లేకుండా డీజే. సౌండ్స్ గాని ఫైర్ క్యాంప్స్ గాని నిర్వహిస్తే వారిపై కఠిన చర్య తీసుకోబడును మరియు మందు తాగి రోడ్లమీద రేస్ డ్రైవింగ్ అలాగే ట్రాఫిక్ కు అంతర్యం కలిగిస్తే వాళ్లపై పోలీస్ కేసులు పెట్టడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ మీయొక్క కుటుంబ సభ్యులతో కలిసి మీ ఇంట్లోనే న్యూయార్ సెలబ్రేషన్స్ జరుపుకోవాలి
అరుకు సర్కిల్ ప్రజలు మరియు అరకు వచ్చే పర్యటకులకు ముందస్తుగా పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తి చేయండి

- సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తాం
- పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**గాజువాక పెన్ పవర్ డిసెంబర్ 29:** జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో సిద్ధార్థ నగర్ మరియు కళింగ వీధి మధ్యలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు జరుగుతున్న పనులను రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని పరిశీలించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ,గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశానుసారం రానున్న సంక్రాంతి సంబరాలు ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించాలని సంబంధిత కాంట్రాక్టరను కలిసి జరుగుతున్న పనులు నాణ్యత తగ్గకుండా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడువిజయరామరాజు,బెల్లంకొండ రాజన్ రాజు, సంద్రాన రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు డివిజన్‌ను జోన్1లోనే కొనసాగించాలి

**జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య వినతి**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్‌ను జోన్1 (విశాఖ జోన్)లోనే కొనసాగించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌లకు ప్రత్యేక వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకొచ్చిన అస్తవ్యస్తమైన జోనల్ విధానాన్ని సవరించి, పాలన సౌలభ్యం కోసం ప్రస్తుత ప్రభుత్వం రెండు మల్టీ జోన్లు, ఆరు జోన్లుగా విభజించిందని తెలిపారు. ఈ కొత్త విధానం ద్వారా మెరుగైన ఫలితాలు రావాలని ఆశిస్తున్నప్పటికీ, వెనుకబడిన గిరిజన ప్రాంతాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పాడేరు, రంపచోడవరం డివిజన్లు తీవ్ర నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నాయని పేర్కొన్నారు. రంపచోడవరం డివిజన్ రాజమండ్రికి సమీపంలో ఉండటం, పోలవరం జిల్లాగా ప్రకటించబడిన నేపథ్యంతో జోన్2లో చేర్చడం సబబేనని తెలిపారు. అయితే, పాడేరు డివిజన్‌ను మాత్రం విశాఖ కేంద్రంగా ఉన్న జోన్1లోనే కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. పాడేరు డివిజన్‌లో పరిశ్రమలు లేకపోవడం, గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల కాకపోవడం వల్ల గిరిజన యువతలో నిరుద్యోగిత తీవ్రంగా పెరిగిందని డాక్టర్ గంగులయ్య తెలిపారు. ఈ పరిస్థితుల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన విశాఖ జోన్‌కు దూరం చేస్తే, నిరుద్యోగ సమస్య మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల వల్ల గిరిజన యువత ఆలోచనా విధానంలో సానుకూల మార్పు కనిపిస్తోందని, అయితే సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మళ్లీ ప్రతికూల పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, సదుపాయాలు గిరిజన ప్రాంతాలకు సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ అంశంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌కు జోన్1 ప్రాధాన్యతను వివరించామని తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు అవసరమైన మార్పులు పరిశీలించాలని రావత్ ఐఏఎస్ అధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. అందువల్ల పాడేరు డివిజన్‌ను జోన్1లోనే కొనసాగించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించిన విషయాల్లో ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిచేసే దిశగా ప్రస్తుత ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవాలని డాక్టర్ వంపూరు గంగులయ్య కోరారు. ఈ అంశంపై ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పాడేరు డివిజన్‌ను జోన్1లో కొనసాగించేందుకు



సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీలేరులో విద్యార్థినీ మృతి పట్ల ఏటిడబ్ల్యూఓ విచారణ..!



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 29:**సీలేరు ఆశ్రమ పాఠశాలలో 11 ఏళ్ల విద్యార్థిని నందిని మృతి పై జీకేవీధి మండలం ఇంచార్జి ఏటిడబ్ల్యూఓ పి. వినాయక్ రావు విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, వైద్యుల సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నందిని శుక్రవారం వరకు బాగానే ఉందని, శనివారం జ్వరం వచ్చినట్లు వార్డెన్‌కు తెలియజేశారు. వార్డెన్ వెంటనే ఆసుపత్రికి ఫోన్ చేసి సహాయం కోరగా, అంబులెన్స్ తక్షణమే రాలేదని విద్యార్థులు ఏటిడబ్ల్యూఓతో పేర్కొన్నారు. అనంతరం వారు స్వయంగా ఆసుపత్రికి తీసుకెళ్లగా, నందిని మృతి చెందినట్లు గుర్తించారు. తదుపరి చర్యలలో, ఏటిడబ్ల్యూఓ సీలేరు పీహెచ్సీకి వెళ్ళి వైద్యాధికారి నారాయణరావు, వైద్య సిబ్బందితో కలిసి మృతికి గల కారణాలను పరిశీలించారు. విద్యార్థులు, వైద్యులు మరియు సిబ్బంది ఇచ్చిన వివరాలను సమీక్షించారు. ఏటిడబ్ల్యూఓ వినాయక్ రావు స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ, నందిని మృతిపై వైద్య పరీక్షలు చేయించారని, ఆ సందర్భంగా తోటి విద్యార్థులు వివరాలు అందించినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం నందిని టిఫిన్ చేయకపోవడంతో వార్డెన్ దగ్గరుండి టిఫిన్ తినిపించగా, కొద్ది సేపట్లో ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోయిందని, వెంటనే అంబులెన్స్ కోసం ఫోన్ చేసినప్పటికీ తక్షణం అందని కారణంగా, వారు స్వయంగా ఆసుపత్రికి తీసుకెళ్లగా విద్యార్థిని మృతి చెందినట్టు తెలిపారు. ఏటిడబ్ల్యూఓ ఈ విచారణ నివేదికను జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు, ఐటీడీఏ పీఓకు అందజేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# టీచర్స్ కాలనీ మార్గంలో కల్వర్టు నిర్మాణం చేపడుతున్న జెడ్పీ చైర్పర్సన్

- జిల్లా పరిషత్ నిధులు 5లక్షలు కేటాయింపు.
- వైసిపి నేత జల్లిపలి మూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 29.** ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల టీచర్స్ కాలనీలో జెడ్పీ నిధులు 5 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు సర్పంచ్ సీసా సుభాష్ , వైసీపీ నేత జల్లిపల్లి జెవిఎన్ మూర్తి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సోమవారం మూర్తి పాత్రికేయులతో మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ నిధులతో చేపడుతున్న కల్వర్టు పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా సుభద్ర బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి ముంచంగిపుట్టు మండలంలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. గిరిపల్లెలో మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టీచర్స్ కాలనీతో పాటు శ్రీ రామా ఆలయానికి భక్తులు వెళ్ళాలంటే ఇబ్బందులు ఎంతో కాలంగా ఉందన్నారు. కల్వర్ట్ నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేసిన సుభద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ నిధులతో పాటు జిల్లా పరిషత్తు నిధులు కూడా తోడు కావడంతో చాలా పల్లెల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం త్వరతిగతిన జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జి.సన్యాసిరావు, పాపారావు, ఎస్ తిరుపతి రావు, సిహెచ్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యం,భద్రతకు సమగ్ర చర్యలు



- బాలల హక్కుల పరిరక్షణలో ఏ లోపం ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 29 :**జిల్లాలో చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిర క్షణ, భద్రతను మరింత పటిష్టంగా అమలు చే యాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసా ద్ అధికారులను ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, బాలల అక్రమ రవాణా నిరోధం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమ వారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వరుసగా మూడు కీలక సమావే శాలు నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ & ప్రొటెక్షన్ కమిటీ, సిఫారసుల కమిటీ, జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్2015, సెక్షన్ 27(8) ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యా సినాయుడు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, సంబంధి త శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి తుది నమోదు సర్టిఫికెట్ల జారీ అంశాన్ని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సిఫారసులు చేశారు. అలాగే బాలల సంక్షేమం, సంరక్షణ, రక్ష ణకు సంబంధించి అమలవుతున్న కార్యక్రమా ల పురోగతిని సమీక్షించారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం పిల్లల సంరక్షణ, పునరావాసానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవహారాలపై ప్రత్యేక నిఘా కొన సాగించాలని, బాల్య వివాహాల నివారణకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల ప్రభావం నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రాప్‌ఔట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేం దుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. బా లికలకు సంబంధించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్ల లకు అన్ని టీకాలు సమయానికి అందేలా చర్య లు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాలల సంర క్షణ గృహాలను పక్కాగా నిర్వహిస్తూ అవసరమై న మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపా రు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు మాట్లాడుతూ, బాల, బాలిక సంరక్షణ గృహాల్లో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు స్వేచ్ఛాయుత, సురక్షిత వాతావరణం లో సేవలు అందించాలన్నారు. ఐసీడీఎస్ ప్రాజె క్ట్ డైరెక్టర్ కె.వి. రామలక్ష్మి శాఖాపరమైన అంశా లను వివరించారు. అనంతరం అధికారులు కలిసి బాలల సంక్షేమంపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సమావేశాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, పోలీస్ శాఖ, జువెనై ల్ వెల్ఫేర్ విభాగం అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సీడీపీవోలు, సూపర్వైజర్లు, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బెల్లం విక్రయిస్తే క్షమించేది లేదు.

**ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు. కురుపాం.**



**గుమ్మలక్ష్మీపురం. కురుపాం డిసెంబర్ 29.పెన్ పవర్.** మండలంలో గల స్థానిక కురుపాంలో నవోదయం 2.0 కార్యక్రమం అమలు లో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో గల బెల్లం సరఫరా కేంద్రాల చేసే షాపులుపై ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం నాడు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ. విక్రయిదారుల షాపులలోఎటువంటి నల్ల బెల్లం లభించ లేదని. తదుపరి బెల్లం వర్తకం నిర్వహించే వారికి ఎక్కువ మొత్తంలో బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలు మాకు వెంటనే తెలియజేయాలి అని అలాగే బెల్లం కొనుగోలు దారుల వివరాలు ప్రతి 15 రోజుల కొకసారి స్టేషన్ కు సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకునాటు సారాయికు బెల్లం సప్లయ్ చేసిన 05 గురు వ్యాపారులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామని,14 మంది బెల్లం వర్తకులు ను బౌండ్ ఓవర్ చేశామని,వారి నుండి అపరాధ రుసుము కింద 45 వేల రూపాయలు వసూలు చేశామని తెలిపారు. ఎవరైనా నాటు సారాయి తయారు చేయడానికి బెల్లం సప్లయ్ చేసిన వారిపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈదాడుల్లో ఎస్సై రాజశేఖర్,హెచ్సి జె.చిట్టి బాబు,కానిస్టేబుల్ జగదీస్ పాల్గొన్నారు.

# సంజీవని నిధికి విరాళాలతోనే నూతన సంవత్సరానికి అర్థవంతమైన స్వాగతం

**పేదలు, అనారోగ్య బాధితులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పిలుపు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 29 :**జిల్లాలోని పేదలు, అనారోగ్య బాధితులకు తక్ష ణ సహాయం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసి న సంజీవని నిధి జిల్లా సహాయ నిధికి స్వచ్ఛంద విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులకు, ప్రజలకు, దాత లకు విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం 2026 కు స్వాగతం పలికే ఈ సందర్భంలో, గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న మానవీయ సంప్రదాయాన్ని ఈ ఏడాదీ కొనసాగించాలని ఆయన కోరారు. పరస్పరం శుభాకాంక్షలు తెలి పే వేళ పూలు, పండ్లు, కేకులు, మొక్కలు వంటి వాటికి బదులుగా సంజీవని నిధికి విరాళాలు అందించడం ద్వారా సమాజానికి మరింత ఉప యోగకరంగా నిలవవచ్చని కలెక్టర్ సూచించా రు. సోమవారం విడుదల చేసిన ప్రత్యేక సందే శంలో, సంజీవని నిధి ద్వారా సేకరించిన విరాళాలు జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ సాయంగా మారుతున్నా యని తెలిపారు. ఈ నిధి అనేక మంది బాధితు లకు జీవనాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఈ మానవీయ కార్యక్రమంలో భాగస్వాము లవడం ద్వారా బాధితులకు అండగా నిలవ డమే కాకుండా, సామాజిక బాధ్యతకు ఆదర్శం గా నిలవవచ్చని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఈ విరాళాలు పూర్తిగా స్వచ్ఛందమై నవని స్పష్టం చేస్తూ, సేవాభావంతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిద్దామని ఆయన పిలుపునిచ్చారు. సంజీవని నిధి విరాళాల వివరాలు:

నిధి పేరు: SANJEEVANI NIDHI District Relief Fund

ఖాతా సంఖ్య: 50100500766040

బ్యాంకు IFSC: HDFC Bank HDFC0009179

# దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉంది....

- ఎస్సై ఎక్కడ పనిచేసిన విధులతోపాటు సమాజ సేవలో తనదైన ముద్ర....
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ.....




**నాతవరం,పెన్ పవర్ (డిసెంబర్ 29):** దేశ భవిష్యత్తు యువకులపైనే ఆధారపడి ఉందని తాండవ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సై వై.తారకేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్పం లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు, నాయకులు కలిసి మాదకద్రవ్యాలు పై అవగాహన ర్యాలీని ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఆసుపత్రి వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ యువకులు మాదకద్రవ్యాలకు లోనై తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. ఎస్సై తారకేశ్వరరావు ఎక్కడ పని చేసినా విధులతోపాటు, సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్నారని తెలియజేశాడు. ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో గంజాయి నిర్మూలన పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని వీటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్స్ ,బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేముడు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు,మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, ఎస్.బి. పట్నం సర్పంచ్ సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు శెట్టి నాయుడు, మాజీ తెలుగు అధ్యక్షులు లోవ, శెట్టి గోపి, లోవ,వైబి.పట్నం టిడిపి యువ నాయకులు నాయుడు,దాసు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసు పెళ్లిళ్లు నేరం- 'బాల్య వివాహ ముక్త భారత్'లో అవగాహన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 29:**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారులు కమిడీ రాజశేఖర్ మరియు శాంతి తెలిపారు. జి.కె. వీధి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన 'బాల్య వివాహ ముక్త భారత్' అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం మాత్రమే కాకుండా వాటిని ప్రోత్సహించడం కూడా చట్టపరంగా నేరమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలతో పాటు పోక్సో చట్టం, పాఠశాల స్థాయి రక్షణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలు ఎలాంటి ఆపద ఎదురైనా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు లేదా బాల్య వివాహాలపై సమాచారం తెలిసినప్పుడు వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వలసమ్మ పాల్గొనగా, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఫుట్‌బాల్ క్రీడలకు వైసీపీ నేతల చేయూత

**రూ.10 వేల నగదు అందజేత క్రీడాకారుల్లో ఉత్సాహం**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 29 :**ఫుట్‌బాల్ క్రీడల అభివృద్ధికి చేయూతనం దించిన వైయస్సార్‌సీపీ 30వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు వేణు ప్రోత్సాహం అభినందనీయ మని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ప్రశం సించారు. ఆశీర్‌లమెట్టలోని కార్యాల యంలో వేణు సమకూర్చిన రూ.10,000 నగదు సహా యాన్ని వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీ దుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సంద ర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, హరీష్ మెమోరియల్ ఫ్లడ్ లైట్ బీచ్ 5-ఎ-సైడ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న అరుణ్ కుమార్ బృందాన్ని అభినందించారు. గంగమ్మ తల్లి ఆలయం సమీపంలోని కోస్టల్ బ్యాటరీ బీచ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. 30వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు వేణు క్రీడలకు అందిస్తున్న ప్రోత్సాహం యువతలో క్రీడాస్ఫూర్తి ని పెంచుతుందని పేర్కొన్నారు.

క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా ఆత్మవిశ్వాసం, స్వీయరక్షణ, గెలుపు ఓటముల ను సమానంగా స్వీకరించే మనోభావాన్ని పెం పొందిస్తాయని అన్నారు. ఇలాంటి ప్రోత్సాహం కొనసాగితే క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధిస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, రాష్ట్ర సంస్కృత విభాగం కార్య దర్శి సాగర్, చోడపిల్లి శివ, చేపల నూకరాజు, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, 30వ వార్డు దక్షిణ వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండలో అంబరాన్నంటిన హిందూ మహా సమ్మేళనం..!

**సుమారు 4500 మంది పాల్గొన్న హిందువులు..**



గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 29:సమాజ శ్రేయస్సు కొరకు సనాతన దర్మ పరిరక్షణ కోసం హిందువులంతా ఏకతాటిపై నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర సేవిక సమితి,ప్రాంత సహ కార్యవాహిక శ్రీమతి ఉజ్వల సూచించారు. గూడెం కొత్త వీధి మండలం దారకొండలో సోమవారం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నిత్యం భగవంతుని నామస్మరణతో శాంతి కలుగుతుందని,భారతీయ సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.స్వామి వివేకానంద హిందూ దర్మ గొప్పతనం కోసం అప్పట్లోనే విదేశీయులతో పోరాడన్నారు. సనాతన ధర్మాన్ని త్రికరణ శుద్ధిగా పాటిస్తేనే దర్మం వర్ధిల్లుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన మంచి విధానాలను అలవర్చుకోవాలని ఉజ్వల హితవు పలికారు.అంతకముందు సీలేరు మహిళలతో కోలాటం, గాలికొండ పంచాయతీ ఆకులూరి వారితో థింసా నృత్యం, దారకొండ కోలనీ వారిచే చెట్టు భజన ఆహుతులను విశేషంగా అలరించాయి.సుమారు 4500 మంది హిందువులు ఈ కార్యక్రమంలో పాల్గొని హిందూ మహా సమ్మేళనం విజయవంతం చేసారు.ఆర్ఎస్ఎస్ విశాఖ విభాగ్ వెంకటరమణ,జిల్లా శారీరక ప్రముఖ్ నాగబాబుతో బాటు హిందూ దర్మసేవకులు వరప్రసాద్,దేవేంద్ర,సీలేరు ఎంపిటిసి పిల్లా.సాంబమూర్తి సద్గురువర్యులు గొర్లె.రామయ్య స్వామి,జంప్రంగి.నెహ్రూ, గొరగలి.కనకయ్య,ఏకాంతం,కృష్ణ,పరమానంద,నీలేంద్రం,కన్నయ్య స్వాములు,గురు ధర్మపత్నిలు, గొర్లె.దేవామని,గొరగలి.లక్ష్మి,వనవాసి ప్రముఖ్ ఆడారి.సుభాషిణి సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గొర్లె.గణేశ్వరరాజు, కొర్రా. రాము,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చీర్ల.రమేష్,బరసయ్య,తిరుమలేష్,గిరి,శెట్టి.రాజు,డిడి,భవాని వీరభద్రం,రాజారావు,రూప తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల తక్షణ పరిష్కారానికి 'రెవెన్యూ క్లినిక్'కు శ్రీకారం

- కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌తో పాటు ప్రత్యేక రెవెన్యూ క్లినిక్ నిర్వహణ
- ఒకే రోజు 334 వినతులు స్వీకరణ - ప్రజలకు అధికారుల ప్రత్యక్ష స్పందన




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 29 :**సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమ స్యలకు వేగవంతమైన పరిష్కారం అందించ డమే లక్ష్యంగా జిల్లాలో 'రెవెన్యూ క్లినిక్'లను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ తెలిపారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సూ చనల మేరకు, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి వారం పీజీఆర్ఎస్‌తో పాటు రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించగా, వీసీ హాలులో ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జా యింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఆర్డీవోలు, తహశీల్దార్లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్థితిగతులను అక్క డికక్కడే ఆన్లైన్ ద్వారా పరిశీలించి సంబంధిత వివరాలను ప్రజలకు తెలియజేశారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యా లు, ఉద్దేశాలను అధికారులు సరిగా అర్థం చేసు కుని ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిం చాలన్నారు. ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారు లు ఒకేచోట అందుబాటులో ఉండటం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు రెవెన్యూ క్లినిక్‌లు ఉపయోగకరంగా నిలుస్తా యని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కలెక్టరేట్ కింది భాగంలో ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయడంతో పాటు, దరఖాస్తులు నింపేందుకు సహాయకులను నియమించారు. ఫిర్యాదుదా రులను నేరుగా వీసీ హాలులోని రెవెన్యూ క్లినిక్‌కు తీసుకెళ్లి, అధికారుల ఎదుట కూర్చొని సమస్యలు వివరించేలా ఏర్పాట్లు చేశారు.

ఒకే రోజు 334 వినతులు స్వీకరణ

పీజీఆర్ఎస్‌లో జీవీఎంసీ, పోలీస్ తదితర శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రజలు 273 వినతులు సమర్పించగా, రెవెన్యూ క్లినిక్‌లో 61 వినతులు స్వీకరించారు. వీటిలో ఇళ్ల పట్టాలు, మ్యుటేషన్, ఆక్రమణల క్రమబద్ధీక రణతో పాటు ఇతర భూ సంబంధిత సమస్య లపై ఫిర్యాదులు ఉన్నాయి.

రెవెన్యూ సమస్యలకు ప్రత్యేక వేదికగా రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు నేరుగా పరిష్కారం చూపే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

## వినాయకుని ఆలయం నిర్మాణానికి జియో ట్యాగింగ్

**మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎం చిన్ని బాబు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 29.**మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ, జంగంసరియా గ్రామంలో వినాయకుని ఆలయం నిర్మాణం కొరకు జియో ట్యాగింగ్ చేసినట్లు టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షులు మజ్జి చిన్ని బాబు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో వినయక మందిరంలేక వినయక విగ్రహం ఏర్పాటు చేసి పండగ చేయాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందుల మధ్య కర్రల సహాయంతో షెడ్డు ఏర్పాటు చేసి పండగ చేసుకునే వారని అన్నారు. మందిరం నిర్మాణం కోసం జియో ట్యాగింగ్ చేసి వినాయక మందిరం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. వినయక మందిరం నిర్మాణము పూర్తి అయితే గ్రామస్తులకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే రాధాకృష్ణ, జనసేన పంచాయతీ అధ్యక్షుడు కే మోహన్ రావు, గ్రామ పెద్ద కె గోపాల్,సర్వేయర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్కుల్ని ప్రైవేటు కు అప్పగిస్తే ప్రభుత్వం ఎందుకు?

- పీపీపీ పేరుతో భూముల దోపిడీ
- కూటమి ప్రభుత్వంపై గుడివాడ అమర్‌నాథ్ ఘాటు విమర్శలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 29 :**రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పేరుతో ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు భూములు అప్పగించే కుట్ర జరుగుతోం దని వైయస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షు డు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. విశాఖపట్నంలోని వైయస్సార్ సీపీ సిటీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డిన ఆయన, ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేయాల్సిన ఎంఎస్ఎంఈ పార్కులను పీ పీపీ విధానంలో ప్రైవేటు వ్యక్తులకు అప్ప గించడం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి జరు గుతోందని మండిపడ్డారు.రాష్ట్రంలో 22 ఎంఎస్ ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులను ఏపీఐఐసీకి కాదని ప్రైవేటుకు అప్పగించడమే కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. అన్నీ ప్రైవేటు చేతుల్లో పెడితే ఇక ముఖ్యమంత్రి, మంత్రివర్గం ఎందుకని ప్రశ్నించా రు.ఏపీఐఐసీని పక్కన పెట్టి పీపీపీ ఎందుకు? రాష్ట్రంలో 550కు పైగా ఇండ స్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసిన సామ ర్థ్యం గల ఏపీఐఐసీని పక్కన పెట్టి, ప్రైవేటు వ్యక్తుల ద్వారా పార్కులు అభివృద్ధి చేయాలన్న ఆలోచన వెనుక రియల్ ఎస్టేట్ స్కామ్ దాగి ఉందని అమర్‌నాథ్ ఆరోపించారు.భూముల సేకరణకు సమస్యలుంటే పరిష్కరించుకునే మార్గాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ప్రైవే టుకు అప్పగించడం వెనుక దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

దళితులు, బీసీల భూముల్ని ప్రైవేటుకు అప్పగింపు

పీపీపీ కింద ఇవ్వనున్న 22 ఎంఎస్ఎంఈ పా ర్కుల్లో అనేక చోట్ల దళితులు, వెనుకబడిన వర్గాలకు గతంలో కేటాయించిన అసైన్డ్ భూము లు ఉన్నాయని తెలిపారు.ఏపీఐఐసీ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీలకు 22 శాతం ప్లాట్లు కేటాయించా ల్సిన నిబంధన ఉన్నా, పీపీపీ విధానంలో అ లాంటి రక్షణ లేదని విమర్శించారు.ప్రైవేటు వ్యక్తులు పరిశ్రమల బదులు మాల్స్, లేఅవుట్లు, సినిమా హాళ్లు కట్టుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ఇది పారిశ్రామిక అభి వృద్ధి కాదు భూముల స్కామ్

విశాఖపట్నం, గోపాలపట్నం, ముదసరలోవ, పరవాడ వంటి ప్రాంతాల్లో ఎకరం భూమి విలువ రూ.50 కోట్ల వరకు ఉంటే, అలాంటి విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేటుకు అప్పగించడం ఘోరమని అన్నారు.ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూములు కట్టబెడుతున్న స్కామ్ ఇది అని తీవ్ర ఆరోపణ చేశారు.

అన్నీ ప్రైవేటే అయితే ప్రభుత్వం అవసరమా?

విద్య, వైద్యం, పరిశ్రమలు, రోడ్లు అన్నీ పీపీపీ పేరుతో ప్రైవేటుకు అప్పగిస్తుంటే ప్రజలు ప్రభుత్వం ఎందుకు ఎన్నుకున్నారని అమర్‌నాథ్ ప్రశ్నించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలుగా వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉండటంతో విద్యార్థులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

జగన్ పాలనలో అభివృద్ధి ఇప్పు డు పబ్లిసిటీ మాత్రమే జగన్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్ర మల రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిం చామని గుర్తు చేశారు.దేశంలో 11 ఇండస్ట్రియ ల్ కారిడార్లలో 3 ఏపీలో ఏర్పడటం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో అగ్రస్థానం దక్కడం జగన్ పాలన ఫలితమని చెప్పారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి కాకుండా కేవలం చంద్రబా బు పబ్లిసిటీ మాత్రమే కొనసాగుతోందని విమర్శించారు.సిటీలు ఎక్కడ? పబ్లిసిటీ తప్ప ఏమీ లేదు విశాఖ ఏఐ సిటీ, అమరావతి క్వాంటం సిటీ, కర్నూలు డ్రోన్ సిటీ అంటూ ప్రచారం చేసినా 20 నెలల్లో ఒక్కటి కూడా పూర్తి కాలేదని అన్నారు.రోజుకు రూ.500600 కోట్ల అప్పులు చేస్తూ, ఆ డబ్బు ప్రజలకు ఆస్తులుగా మారడం లేదని, తండ్రి, కొడుకుల మార్కెటింగ్‌కే ఖర్చవుతోందని విమర్శించారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజావ్యతిరేకం

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ టెండర్లకు బిడ్లు రాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శన మని, అయినా ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గకపోవ డం నియంతృత్వ ధోరణని గుడివాడ అమర్‌నా థ్ వ్యాఖ్యానించారు.

## నందవరపు సోములును ఘనంగా సత్కరించిన పద్మనాభ నగర్ గ్రామస్తులు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 29 :** తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమితులైన నందవరపు సోములును పద్మనాభ నగర్ గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. గ్రేటర్ విశాఖ 92వ వార్డు పరిధిలోని పద్మనాభ నగర్‌లో శ్రీ పద్మనాభ నగర్ గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నందవరపు సోములుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మనాభ నగర్ మాజీ అధ్యక్షులు కంపర అప్పారావు మాట్లాడుతూ, నందవరపు సోములు గడచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నారని తెలిపారు.

పార్టీలో వివిధ పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన నాయకుడు నందవరపు సోములని కొనియాడారు. ఎన్నో ఒడిదుడుకులు, కష్టకాలాలు వచ్చినా పార్టీని వీడకుండా తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలా నిలిచిన ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం, ఈరోజు ఆయనను విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియమించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. భవిష్యత్తులో నందవరపు సోములు మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల మద్దతుతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు సాలాపు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, కంచిపాటి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి రొంగలి ప్రసాద్‌తో పాటు కంపర నర్సింగరావు, కట్ట పెంటయ్య, కంపర కనకరాజు, కంచిపాటి నాగరాజు, శ్రీపతి రాజేష్, పెదిరెడ్ల ప్రసాద్, రంగలి సూరిబాబు, కంపర శంకర్రావు, రాయవరపు వెంకట్రావు, కె.వి.వి.ఎస్. ప్రసాద్, కె.ఎస్. నాయుడు, కొంతం నూక రాజేశ్వరరావు, సూర్యనారాయణ, వల్లూరి ప్రభాకర్, కొల్లిపాక వెంకటరమణ, ఎం. అప్పలనాయుడు, కంపర కృష్ణ, తీగల రామకృష్ణ, నందవరపు అప్పలరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నందవరపు సోములుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అల్లరి మూకలు పై పోలీసులు ప్రత్యేక నిఘా

ప్రత్యేక బృందాలను ఏర్పాటు

సర్కిల్ ఇన్ స్పెక్టర్ :- వినోద్ బాబు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 29:-** చింతపల్లి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం వినోద్ బాబు, సబ్ ఇన్ స్పెక్టర్ వీరబాబు, వెంకటరమణ పాల్గొని, మండలంలో రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు పురస్కరించుకుని పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు చింతపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. వినోద్ బాబు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు., ప్రజలు పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా 'ఆంధ్రా ఊటీ'గా పేరుగాంచిన లంబసింగి ప్రాంతం నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సమయంలో పర్యాటకులతో కిటకిటలాడే అవకాశం ఉన్నందున ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా లంబసింగికి పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.లంబసింగి, వ్యూ పాయింట్, రిసార్ట్స్, ప్రధాన రహదారుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆరు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు ఈ బృందాలు 24గంటలపాటు గస్తీ నిర్వహిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తాయని చెప్పారు. రిసార్ట్స్‌లో రేవ్ పార్టీలు, మత్తుపదార్థాల వినియోగం, శబ్దకాలుష్యానికి కార్యక్రమాలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.

అలాగే కోడి పందాలు, పేకాటలు వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల సమయంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు, పర్యాటకులు పోలీస్ శాఖకు సహకరించి పండుగలను సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ వినోద్ బాబు కోరారు

## గొల్లలపాలెం ఇళ్ల నిర్మాణాలపై ఎమ్మెల్యే గణబాబు క్షేత్రస్థాయి పరిశీలన



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 29 :** స్థానిక పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 89, 90, 91, 92వ వార్డులకు చెందిన పేదలకు కేటాయించిన గొల్లలపాలెం లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన గృహ నిర్మాణ పథకం సక్రమంగా అమలవుతోందా, లబ్ధిదారులకు నాణ్యమైన ఇళ్లు అందుతున్నాయా అనే అంశాలపై ఎమ్మెల్యే అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల నాణ్యత, మౌలిక సదుపాయాలు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. లేఅవుట్‌లో మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొని, ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు.

## జోన్8 ప్రజా ఫిర్యాదుల వేదికలో 16 ఫిర్యాదులు స్వీకరణ

**సత్వర పరిష్కారానికి జోనల్ కమిషనర్ శంకర్రావు ఆదేశాలు**




**వేపగుంట, పెన్ పవర్, డిసెంబర్ 29 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జోన్8, వేపగుంట జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 16 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ వేదికకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

వేదికను పర్యవేక్షించిన జోనల్ కమిషనర్ శంకర్రావు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించాలని, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని స్పష్టంగా సూచించారు.

శాఖలవారీగా వచ్చిన ఫిర్యాదుల వివరాలు ఇలా ఉన్నాయి.

టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 6, ఎలక్ట్రికల్ ఈఈ 1, రెవెన్యూ 2, యూజీడి 2, ఏఎంహెచ్వో 1, వాటర్ సప్లై ఈఈ 4, మొత్తం 16 ఫిర్యాదు అందినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అనధికార నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు, పన్నుల వివాదాలకు సంబంధించిన అంశాలను ప్రజలు ఎక్కువగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శంకర్రావు మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖలు ఫీల్డ్ విజిట్లు నిర్వహించి, వాస్తవ పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కార ప్రక్రియపై నివేదికను తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. వేదికలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు సత్వర స్పందన అందించడమే లక్ష్యంగా జీవీఎంసీ పనిచేస్తోందని అధికారులు తెలిపారు.

# ఎలమంచిలి వద్ద టాటా, ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

- తక్షణ సహాయక చర్యలతో తప్పిన భారీ ప్రమాదం
- ఒక ప్రయాణికుడు మృతి - మిగిలినవారంతా సురక్షితం



**ఎలమంచిలి, పెన్ పవర్, డిసెంబర్ 29 :** విశాఖ జిల్లా దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటా – ఎర్నాకుళం (18189) ఎక్స్‌ప్రెస్ రైలులో ఆదివారం అర్ధరాత్రి తర్వాత తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నర్సింగబల్లి సమీపంలో రైలు ప్రయాణిస్తున్న సమయంలో బీ1 ఏసీ బోగీలో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటలు వేగంగా వ్యాపించి, పక్కనే ఉన్న ఎం2 బోగీకి కూడా చేరాయి. ఎలమంచిలి సమీపంలోని పాయింట్ వద్ద లోకో పైలట్లు మంటలను గమనించి అప్రమత్తమై వెంటనే రైలును స్టేషన్‌లో నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందిన వెంటనే అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తక్షణమే స్పందించి అగ్నిమాపక శాఖ, జిల్లా పోలీసు బృందాలను ఘటనా స్థలానికి పంపించారు.

అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి ప్రాంతాల నుంచి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటల పాటు తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈలోగా రైలులో ఉన్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తరలించారు. అయితే ఈ ఘటనలో దురదృష్టవశాత్తు బీ1 బోగీలో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్ (70) అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అధికారులు తెలియజేశారు. మిగిలిన ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారని పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసు, అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించడం వల్ల మంటలు ఇతర బోగీలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగామని తెలిపారు. ఒక ప్రయాణికుడు మరణించడం ఎంతో బాధాకరమని పేర్కొన్న ఆయన, ప్రయాణికుల బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మిగిలినవారంతా సురక్షితంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై ఎఫ్ఎస్ఎల్ బృందాలు, రైల్వే సేఫ్టీ అధికారులు దర్యాప్తు చేపట్టారని తెలిపారు. అలాగే జిల్లా యంత్రాంగం, రైల్వే శాఖ సమన్వయంతో ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయక చర్యలు అందించామని పేర్కొన్నారు.

## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యమ్ లో ఈవిఎం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 29.**

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తాడేపల్లిగూడెం శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొబ్బరి తోట ఈవీఎం హైస్కూల్ నందు 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు మధ్యాహ్నం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య వక్తగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ తాడేపల్లి మోహన్ రావు గారిచే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విలువలతో కూడిన విద్య గురించి ఈ రోజు విద్యార్థులకు సలహాలు , సూచనలు ఇవ్వడమైనది. ఈవీఎం హైస్కూల్ నందు 9 మరియు 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు ప్రశంస పత్రం, షీల్డ్ , ఫైల్ ఇవ్వడం జరిగింది. మిగిలిన విద్యార్థులకు పెన్ లు , బిస్కెట్ , చాకోలెట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జినపనేని రాజేంద్ర కుమార్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో మానవత అధ్యక్షులు జినపనేని రాజేంద్ర కుమార్, సెక్రటరీ మిరియాల కిషోర్ , ట్రెజరర్ ఎర్ర ఆంజనేయులు, యెగ్గిన శరత్ బాబు, చేకూరి బంగార్రాజు , బురిడి సతీష్ , పాండురంగ రావుగారు , జక్కిలింకి రామ కృష్ణ , కంచర్ల నరసింహం , నాగరాజు ,గాజుల మురళి కృష్ణ, నార్ని త్రిమూర్తులు , సాయి మోహన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ సహోద్యోగి రాజు గారు తది తర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## జాలిపూడిలో శెట్టిబలిజ కమ్యూనిటీ భవనం నిర్మాణపు పనులు



**ఏలూరు డిసెంబర్ 29 పెన్ పవర్ :** ఏలూరు రూరల్ మండలం జాలిగ్రామంలో శెట్టి బలిజ నిర్మాణపు పనులు నెక్స్‌జన్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రమ్మణ్యం సహకారంతో శర వేగంగా జరుగుతున్నట్లు జాలిపూడి పంచాయితీ ఉపసర్పంచ్ దాసరి నరసింహారావు (బాబుజ్జిబాబు) టిడిపి హయాంలో ఈ భవన నిర్మాణానికి పంచాయితీజ్,ఉపాధి నిధులు కేటాయించినప్పటికి రూ. 13 లక్షలు మంజూరు చేసినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పనులు ముందుకు సాగలేదన్నారు. గ్రామానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త నెక్స్‌జెన్ పౌల్ట్రీ ఫీడ్ సంస్థ అధినేత శెట్టి బలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 10లక్షలు విరాళంగా అందించారని,దీంతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ విస్తీర్ణాన్ని పొడిగించి,విశాలంగా రూ. 23 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలు భవననికి సోమవారం శ్లాబ్ నిర్మాణ పనులను నెక్స్‌జన్ అధినేత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాలిపూడి అభివృద్ధి కమిటి చైర్‌పర్సన్ దాసరి నాగమల్లీశ్వరి, ఉపాధ్యక్షుడు గండికోటనారాయణ, కార్యదర్శి ఎం.సీతామామయ్య,కోశాధికారి ఆత్రగడ్డ సత్యవతి,సహాయ కార్యదర్శిఎం.వెంకట రాజారావు,కమిటి సభ్యులు ఆర్.రవి,బండి దుర్గాప్రసాద్, గుళ్లపల్లి వాసు,ఏ.సురేష్, తుపాకుల నాగరాజు,తిరుపతి రంగారావు,తోట ధర్మారావు,ఆర్.కనకసింహాచలం పాల్గోన్నారు. ఈ సందర్బంగా పంచాయితీ ఉపసర్పంచ్ బుజ్జిబాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి నియోజక వర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ నిధులు మంజూరు చేస్తూ వైసిపి హయాంలో కుంటుపడిన గ్రామ అభివృద్దిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నెక్స్‌జన్ అధినేత అడుసుమిల్లి వెంకల సుబ్రమ్మణ్యం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు

## యూట్యూబర్ అవినాష్ వ్యాఖ్యలపై విహెచ్‌పీ పోలీసులకు ఫిర్యాదు

### సనాతన ధర్మం, భారతీయ మహిళలను అవహేళన చేశాడని ఆరోపణ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 29 :**సనాతన ధర్మ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు మరియు మహిళా మూర్తులను అవహేళన చేసే విధంగా యూట్యూబర్ అవినాష్ వ్యాఖ్యలు చేశాడంటూ విశాఖపట్నం గోపాలపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ రామారావుకి విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పీ) నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, సినీ నటుడు శివాజీ మహిళల వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలకు స్పందించే క్రమంలో యూట్యూబర్ అవినాష్ తన యూట్యూబ్ ఛానల్‌లో సనాతన ధర్మానికి చెందిన దేవతామూర్తులు సీతాదేవి, ద్రౌపతిని ఉదాహరణగా ప్రస్తావిస్తూ అవమానకరంగా మాట్లాడినట్లు ఆరోపించారు. అలాగే భారతీయ మహిళలు హిందూ సంప్రదాయాలపై విసుగెత్తి విదేశాలకు వెళ్లిపోతున్నారని వ్యాఖ్యానించడం ద్వారా భారతీయ సంస్కృతిని కించపరిచాడని పేర్కొన్నారు.

ఫిర్యాదులో ఇంకా, మహిళలను మరియు పురుషులను అనుచిత ఉపమానాలతో పోల్చడం, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం, ఒక వర్గానికి చెందిన మహిళలను పొగడటం ద్వారా మిగతా మతాలకు చెందిన మహిళలను అవమానించేలా మాట్లాడడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇవన్నీ సామాజిక సమరసతను భంగం కలిగించే విధంగా ఉన్నాయని విహెచ్‌పీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో యూట్యూబర్ అవినాష్‌పై భారతీయ శిక్షాస్మృతికి అనుగుణంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయన యూట్యూబ్ ఛానల్‌ను తక్షణమే నిషేధించాలని ఫిర్యాదుదారులు కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో ఆధారాలను కూడా పోలీసులకు అందజేశామని తెలిపారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు పరిశీలన ప్రారంభించినట్లు సమాచారం. సంబంధిత వీడియోల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ ఫిర్యాదుపై రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సురక్ష ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్ పూడిపెద్ది శర్మతో పాటు, ఉత్తరాంధ్ర ప్రముఖు, సామాజిక సమరసత అభియాన్ ప్రతినిధి మసాల రవీంద్రు సంతకాలు చేశారు.

## నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు




జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ హెచ్చరిక

**పెన్ పవర్, భీమవరం । నవంబర్ 29:**రాబోయే నూతన సంవత్సర వేడుకలను పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ కోరారు. వేడుకల పేరుతో రోడ్లపై హంగామా చేస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.


జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిని గుర్తించి కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇటువంటి ఘటనల వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశమున్నందున, పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేసే ప్రక్రియ చేపడతామని పేర్కొన్నారు.

యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మోడిఫైడ్ సైలెన్సర్లతో విపరీత శబ్దాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

అతివేగం, బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకరమైన చర్యలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డీజేల పేరుతో శబ్ద కాలుష్యం సృష్టించడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు.

ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. పోలీసుల సూచనలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 29:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆయనదికి సంబంధించి సీతానగరం మండలంలోని బొబ్బిలంక రామచంద్రపురం వంగలపూడి వివిధ గ్రామాల లబ్ధిదారులకు జనసేన పార్టీ నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా 14 మంది లబ్ధిదారులకు సూమారు రూ. 794963 అందజేశారు. ఈ సందర్భంగా అనంతరం ఆమెమాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల కోసం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిట వరమని పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ అంటూ నిలుస్తుంది అన్నారు. ఈకార్యక్రమంలో సీతానగరం సొసైటీ అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు, మట్ట కాపు, గద్దె శ్రీనివాస్, అసన్న బాబు, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలు

- స్వీకరించిన జి.ఆర్.ఆర్.మోహన్
- జిల్లా ఎస్పీను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా కీలక సూచనలు



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 29 :** జిల్లా నూతన స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి.ఆర్.ఆర్.మోహన్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మోహన్, ఎస్పీకి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన డీఎస్పీకి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా నిఘా వ్యవస్థను (ఇంటెలిజెన్స్) మరింత బలోపేతం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా ముందస్తు సమాచార సేకరణ ఇన్ఫర్మేషన్ గ్యాదరింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

అలాగే జిల్లాలోని సున్నితమైన ప్రాంతాలు, సమస్యాత్మక అంశాలు, సామాజిక పరిణామాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసేలా సమన్వయంతో ముందుకు నడిపించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు భంగం కలగకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. నూతన ఎస్‌బీ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి.ఆర్.ఆర్. మోహన్ కి అనకాపల్లి జిల్లాపై గతంలో పనిచేసిన అనుభవం ఉండటం విశేషం. ఆయన గతంలో నర్సీపట్నం సబ్ డివిజన్‌లో సేవలు అందించడంతో, స్థానిక భౌగోళిక పరిస్థితులు, ప్రజల సమస్యలు, శాంతిభద్రతల అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ అనుభవం జిల్లా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

ఈ సమావేశం అనంతరం నూతన డీఎస్పీ మోహన్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు, సమర్థవంతమైన ఇంటెలిజెన్స్ వ్యవస్థ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని తెలియజేశారు.

## ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యం..7 రోజుల్లో పరిష్కారం తప్పనిసరి

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టమైన ఆదేశాలు



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 29 :** స్థానిక అనకాపల్లి జిల్లా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 60 ఫిర్యాదులు నమోదు కావడం గమనార్హం. వీటిలో భూ తగాదాలకు సంబంధించి 34, కుటుంబ కలహాలు 3, మోసపూరిత వ్యవహారాలు 3, అలాగే ఇతర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు 20 ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి అని, 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని కూడా సూచించారు. ఫిర్యాదుదారులతో ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడివారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం లభిస్తోందని ఫిర్యాదు దారులు తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల అనేక సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తోందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల నమోదు, పరిష్కార ప్రక్రియను పర్యవేక్షించారు.

## గూడెం పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం :

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 29.**తాడేపల్లిగూడెం పట్టణంలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేస్తామని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం'మన కోసం మన శాసనసభ్యులు' కార్యక్రమాన్ని

ప్రజా సమస్యల పరిష్కార వేదిక,

'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి ప్రజా సమస్యల అర్జీలు స్వీకరించారు. సత్వరం పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణంలో ప్రధాన రహదారులను పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నామని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రెండవ సమ్మర్ స్టోరేజీ ట్యాంకును ఈ సంవత్సరంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు, లేఔట్లు తదితర ఆస్తులకు సంబంధించి క్రమబద్ధీకరణ చేసుకొని పురపాలక సంఘానికి సహకరించాలని ప్రజలను కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాడేపల్లిగూడెం పట్టణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేశారని వారికి గూడెం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాము మళ్లీ వచ్చేస్తామంటూ వైసీపీ నాయకులు పగటి కలలు కంటున్నారని వారి హయాంలో ఐదు సంవత్సరాల పాటు పట్టణాన్ని గాలికి వదిలేసి రోడ్లు ధ్వంసమైనా పట్టించుకోకుండా ప్రజల ఆగ్రహానికి గురయ్యారని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము కృషి చేస్తున్నామని అందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. సామాజిక పింఛన్లు అర్హులందరికీ పూర్తిస్థాయిలో అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరే విధంగా అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టిడ్ కో లబ్ధిదారులకు, దస్తావేజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఇతర మునిసిపల్ అధికారులు, పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయ వైభవం విశ్వవ్యాప్తం



★ కూటమి పాలనలో ఆలయ అభివృద్ధి వేగవంతం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 29:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ వైభవం రానున్న రోజుల్లో విశ్వవ్యాప్తం కానుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్‌తో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు
వేదాశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు.
అనంతరం వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్త మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఏపీ బిల్డింగ్ అడ్వైసరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.
19 మంది సభ్యులతో కూడిన నూతన పాలకమండలిలో ముదునూరి వెంకటరాజు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించగా, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే బండారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంచి పాలకమండలి ఏర్పడటంతో భక్తులకు మరిన్ని సౌకర్యాలు, సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వాతంత్ర సమరయోధుల స్తూపాన్ని సెల్ఫీ పాయింట్‌గా అభివృద్ధి చేసి ప్రారంభించడంతో పాటు రూ.80 లక్షలతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్, రూ.20 లక్షలతో నిర్మించిన జలప్రసాదం కౌంటర్, రూ.9.25 లక్షలతో నిర్మించిన ప్రసాదం కౌంటర్‌లను ప్రారంభించారు.
టెంపుల్ టూరిజంలో భాగంగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధితో పాటు పరిసర గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాడపల్లి ధర్మకర్త మండల సభ్యురాలుగా పెండెం కుమారి ప్రమాణస్వీకారం

★ ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలిపిన పెండెం దంపతులు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 29:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతనంగా ధర్మకర్త మండలి సభ్యురాలిగా నియమితులైన పెండేం కుమారి వెంకన్న దంపతులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వాడపల్లి ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన ధర్మకర్త మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం ఆమె మాట్లాడుతూ, తనకు ఈ పవిత్ర క్షేత్రంలో సేవ చేసే అవకాశం కలగడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. భక్తి భావంతో భక్తులకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఆమె స్పష్టం చేశారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి కృపతో పాటు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశీస్సులు, ప్రోత్సాహంతో ఈ బాధ్యత లభించిందని పేర్కొన్న పెండేం కుమారి, ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల పెంపు కోసం పాలకమండలితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ధర్మకర్త మండలికి శుభాకాంక్షలు తెలిపారు.

## హైస్కులు అభివృద్ధి కి 50.000 విరాళం....

★ లోటాస్ ఎన్ క్లేవ్ ప్రతినిధి లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబరు 29.**తాడేపల్లిగూడెం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వ చీఫ్ విప్ స్థానిక శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతులు మీదుగా లోటాస్ ఎన్ క్లేవ్ సంస్థ తరుపున రు 50.000/ విరాళం అందిచిన సి ఇ ఓ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు. అభివృద్ధి కు చేయూత నివ్వడం అభినందనీయం ప్రజల భాగస్వామ్యం తో హైస్కులు మరింత అభివృద్ధి చెందుతుంది అని దాత భూపతిరాజు శివాజీ కు అభినందనలు అని చీఫ్ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు
అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నార్నివెంకటసత్యనారాయణమాట్లాడుతూ ప్రజా ఉపయోగార్థం నిర్మాణం అవుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న దాతలు కు ఈరోజు విరాళం అందించిన లోటాస్ ఎన్ క్లేవ్ సంస్థ యాజమాన్యం భూపతి రాజు శివాజీరాజుసాగిసీతారామరాజు. సంస్థ ప్రతినిది పేరిచర్ల మురళీ కృష్ణంరాజు లకు కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు..లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ హైస్కులు అభివృద్ధి కి పూర్వ పు విద్యార్థుల సహకారం అందించాలని భావి తరాలకు విద్యార్థుల కు యువత కు ఉపయోగపడేలాజరుగుతున్న అభివృద్ధి పనులు అందరికి ఆమోద యోగ్యం గా ఉన్నాయనిదాతలుముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ. డైమండ్స్ లయన్స్ క్లబ్ వైస్ ప్రసిడెంట్ లయన్ కాళ్ళ గోపికృష్ణ పైబోయిన వెంకట్రామయ్య నకెళ్ళ తాతాజీ లయన్ ఎస్ వి ఎస్ సత్తిబాబు లయన్ తమ్మాబత్తులసత్యనారాయణ అడబాలమురళీ. ఆచంట ప్రసాద్. సుంకర గంగాధర్. గాజుల మురళీ కృష్ణ మాజీ కౌన్సిలర్లు గొర్ల మహారాజు యలమంచిలి శ్రీనివాస్ తాళ్ల నాగబాబు చెల్లా సత్తిబాబు
మణి కుమార్ విష్ణు కుమార్ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళా సాంస్కృతిక,సేవ, సృజనాత్మకతలను గుర్తించి ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడీ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 29,** మన్ కి బాత్(మనసులోని మాట) ద్వారా దేశం మారుమూలల్లో ఉన్న కళా సాంస్కృతిక, క్రీడా,శాస్త్ర సాంకేతిక రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ బాధ్యులు ఈతకోట భీమశంకరరావు( తాతాజీ) కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ 129 వ ప్రసార కార్యక్రమం ఉదయం అయన నివాసంలో నిర్వహించారు. 129 నెలలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోనే వివిధ మారుమూల ప్రాంతాల లలో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న కళా సాంస్కృతిక పారిశ్రామిక వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల వారిని ఈ కార్యక్రమాల ద్వారా స్పృశించి వారికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి వృత్తి వ్యాపార పారిశ్రామిక ఉత్పత్తులను నలుమూల అందేలా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, వారి ఉత్పత్తులకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. విద్యార్థులు యువత తో పాటు అందరూ ఈ కార్యక్రమాన్ని ప్రతినెల వీక్షించి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఓ బి సి మోర్చ కాకినాడ జోనల్ ఇన్చార్జి అయిన బాలకృష్ణ మాట్లాడుతూ మన్ కి బాత్ కార్యక్రమం వేదికగా దేశంలోని మారుమూల ప్రాంతాలలో సైతం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న సామాజిక కార్యకర్తలు, కళా సాంస్కృతిక, వ్యవసాయ,పారిశ్రామిక శాస్త్ర సాంకేతిక రంగాల వారిని గుర్తించి వారి వివరాలను సేకరించి వారి ప్రతిభను వెలికి తీసి చేయూతనిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ప్రతి నెల ఆఖరి ఆదివారం ప్రసారమయ్యే ప్రధాని నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. సృజనాత్మకత, వివిధ రంగాల్లో ప్రతిభ పాటు వాళ్ళు కలిగిన వారికి గుర్తింపునిచ్చి పద్మశ్రీ అవార్డులను సైతం ఇచ్చి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడో మార్మూలో ఉన్న ప్రతిభ సృజనాత్మకత కలిగిన వివిధ రంగాల వారికి ఈ కార్యక్రమం ద్వారా మంచి గుర్తింపు ప్రోత్సాహం ప్రభుత్వ సహకారం లభిస్తున్నాయని కొనియాడారు. ప్రజలకు తెలియని అనేక విషయాలు ఈ కార్యక్రమాల ద్వారా తెలుస్తున్నాయన్నారు. తాడేపల్లిగూడెం 21వ వార్డు 116, 121, 122 పోలింగ్ బూత్ లకు సంబంధించి మన్ కి బాత్ ప్రసారం మహా గాంధీ శక్తి కేంద్రంలో జరిగింది బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఈతకోటి తాతాజీ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ నరసాపురం జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలు మారుమూలకొండ ప్రాంతాల్లో సైతం మంచి ప్రతిభ పాట వాలు కలిగిన కళాకారులు సామాజిక కార్యకర్తలు, చేతివృత్తులు, కళాకృతులు తయారు చేసే వారిని గుర్తించి వారికి ప్రోత్సాహం అందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదన్నారు. వారి ఉత్పత్తులు దేశంలోనే కాకుండా విదేశాల్లో మార్కెటింగ్ జరిగేలా సహకారం లభిస్తుందన్నారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా మాట్లాడుతూ యూదా ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ తో పాటు పలు ఔషధాలను మందుల దుకాణాల్లో తెచ్చుకుని యథేచ్ఛగా వాడటం ప్రమాదకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయాన్నిమన్ కి బాత్ లో ప్రస్తావించిన సంగతిని గుర్తు చేశారు. తప్పనిసరిగా వైద్యుల సలహాతోనే ఆరోగ్య సమస్యలకు మందులను వినియోగించాలని సూచించారు. దేశం మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులను ప్రధాని మన్ కి బాత్ ద్వారా గుర్తించి వారికి ప్రోత్సాహాన్ని చేయూతను అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వీక్షించి దేశంలో జరుగుతున్న విషయాలను ప్రతిభావంతులకు క్రీడాకారులకు కళాకారులకువ్యవసాయ దారులకు పారిశ్రామిక వేత్తలకు కు లభిస్తున్న ప్రాధాన్యత ప్రోత్సాహకాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓబిసి మోర్చా జోనల్ ఇన్చార్జి అయినం బాలకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, ఆత్మ నిర్భర భారత్ జిల్లా కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, బూత్ ఇన్‌చార్జ్ సీతాళం విజయకుమార్, మహిళా మోర్చా నాయకురాలు మండలం ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 29.** నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల(చిన్న తిరుపతి) లో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్న మంగళవారంఘనంగా జరపనున్నారు. ఈ నేపద్యంలో ఏం ఎల్ ఏ మద్దిపాటి వెంకట్రాజు,ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్ పి కిషోర్ లు సోమవారం ఆలయాన్ని సందర్శించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. స్వామి వారి దర్శనానికి వెళ్లే క్యూ లైన్లు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, బాలింతలు, వృద్ధులు, గర్భిణీలకు అవసరమైన చర్యలు ఆరోగ్య కేంద్రం వంటి వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు సూచనలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని



ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.

## వైద్య ఖర్చులకు మానవత ఆర్ధిక సహాయం




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 29:**రోడ్ ప్రమాదంలో గాయపడిన వేగేశ్వరపురం గ్రామ వాసి మాదిరెడ్డి వెంకటరత్నంకు మెడిసిన్, వైద్య ఖర్చులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పెడుతుందని తెలిపారు.
సంస్థ జిల్లా ఉపాధ్యక్షులు వి.చంద్రయ్య మాట్లాడుతూ కష్టాల్లోనూ, ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రా రెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు, సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతురావు, సాయన సుబ్బారావు, త్రైలం పోశారావు, చెరుకు ఆంజనేయులు, తలారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వోండో కలర్ గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 29:** డా. బి. ఆర్. అంబేడ్కర్ కొనసీమ జిల్లా వ్యాప్తంగా తైక్వోండో కలర్ గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తైక్వోండో అసోసియేషన్ సెక్రెటరీ, ఒలింపిక్ రిఫరీ బి. అర్జున రావు బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. రాజోలు, ఇరుసుమండ, అమలాపురం, పి గన్నవరం, అంబాజీపేట నుండి 120 మంది విద్యార్థులు పాల్గున్నారు. ఈ బెల్ట్ టెస్ట్ లో వైట్, ఎల్లో, ఎల్లో–1, గ్రీన్, గ్రీన్– 1, బ్లూ, బ్లూ– 1, రెడ్, రెడ్–1, బెల్ట్ లకు సంబంధించి టెస్ట్ లు నిర్వహించారు. అనంతరం ఎంకైన క్రీడాకారులకు బెల్ట్ లను అందచేశారు.
ఈ కార్యక్రమంలో కోచ్ లు సత్యసనారాయణ (కాకినాడ), భార్గవి, భూషణం, ఖుషివీర్, మణికుమార్, రాజశేఖర్ పాల్గున్నారని డా.బి ఆర్ అంబెడ్కర్ కోనసీమజిల్లా తైక్వోండో సెక్రటరీ పితాని త్రిమూర్తులు తెలిపారు.

## నాడు అసౌకర్యాలతో క్షోభ..నేడు వారపు సంతకు శోభ





**ఏలూరు డిసెంబర్ 29 పెన్‌పవర్** :కొన్నేళ్లుగా భీమడోలు మండల కేంద్రంలో జరిగే వారపు సంతలో వినియెగదారులు,రైతులు సౌకర్యాల లేమితో ఎండకు ఎండుతూ,వానలకు తడుస్తూ బురద కాళ్లతో సంతలో తిరిగేవాళ్లు .ఇబ్బందులు పడేవారు. భీమడోలు సర్పంచ్‌గా పాము సునీతా మాన్‌సింగ్‌ను గెలిపించుకున్నారు. ఆమె నియోజక వర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు సహకారంతో నాబార్డు నిధులు మంజూరు చేయించి ఆ నిధులతో భీమడోలు సంతమార్కెట్‌ను అభివృద్ధి చేశారు. మార్కెట్‌లో వ్యాపారులకు, షెడ్లు,రోడ్‌లు,నిర్మించి కూటమి పార్టీల నాయకులందరిని కలుపుకుని సంత మార్కెట్‌ను అభివృద్ధి చేసినట్లు పాము సునీతమాన్‌సింగ్ తెలిపారు. ఒకప్పుడు అసౌకర్యాల ఇబ్బందులతో ఇక్కట్లు ఎదుర్కొన్న వారపుసంత వచ్చే రైతులు నేడు వారపు సంతకు శోభవచ్చిందని ,వారపు సంతను నిధులు కేటాయించి,అభివృది చేసిన ఉంగుటూరు శాశనసభ్యులు పత్సమట్లధర్మరాజును,పంచాయితీ సర్పంచ్ పాముసునీతా మాన్‌సింగ్ పాలకవర్గం సభ్యులను,పంచాయితీ సిబ్బందిని రైతులు,గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## జగ్గంపేట అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 29:** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా దాతల సహకారంతో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ వారం జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జామి రాంబాబు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయ లియో క్లబ్ కు బెస్ట్ లియో క్లబ్ అవార్డ్



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 29:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316డీ, రీజియన్×ఎ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఆదిత్య విశ్వవిద్యాలయ లియో క్లబ్ విశేష ఘనత సాధించింది అని డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీ నివాస రెడ్డి తెలిపారు. కాకినాడ లో నిర్వహించిన సదస్సులో ఆదిత్య సూరంపాలెంకు “బెస్ట్ లియో క్లబ్” అవార్డు ప్రదానం చేయగా, అదే క్లబ్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్న ప్రొఫెసర్ నులు నరేష్ కి “బెస్ట్ లియో అడ్వైజర్” అవార్డు లభించింది అని తెలిపారు. లియో క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామీణ అభివృద్ధి చర్యలు, యువతలో సేవాభావాన్ని పెంపొందించడంలో లియో క్లబ్ ఆదిత్య సూరంపాలెం చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డులు అందజేశారు. ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలన, అవగాహన ర్యాలీలు, సేవా కార్యక్రమాలలో క్లబ్ చురుకైన పాత్ర పోషించింది.
ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న సభ్యులు మాట్లాడుతూ, ఈ గౌరవం తమ సేవా ప్రయాణానికి మరింత ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఆదిత్య విశ్వవిద్యాలయ లియో క్లబ్ సాధించిన ఈ అవార్డు విద్యాసంస్థకు, విద్యార్థులకు గర్వకారణంగా నిలిచింది అని ప్రో.వైస్ చాన్సలర్ డా. ఎ.రమేష్ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీన్.డా.డి.కిషోర్ తదితరులు పాల్గొని లియో క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com